17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 13 జనవరి 2024
పేజీలు : 13



సంక్రాంతికి ఊరెళ్తున్నారా...

# జరభద్రం...

**పోలీసుల సూచనలు పాటిస్తూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలి**
**వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి02):సంక్రాంతి పండుగ సందర్భంగా చాలా మంది తమ సొంత గ్రామాలకు గాని పట్టణాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ప్రజలకు సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. మిగతా 3లో

# ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం చేసిన గత పాలకులు

- పాలమూరు ప్రాజెక్టు డిజైన్ మార్చి ఈ ప్రాంతానికి నీళ్లు అందిస్తాం
- పార్టీలకు అతీతంగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా
- అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్
- చేవెళ్లలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ప్రారంభించిన స్పీకర్






చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 12) ః గత పాలకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తీరని అన్యాయం చేశారని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మండిపడ్డారు. చేవెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారం భించారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.... గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిందని, నీళ్లు రాకుండా చేసిన గత పాలకులకు శాపం తగులుతుందన్నారు. అంబే ద్కర్ సుజల స్ర వంతి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఈ ప్రాంతానికి తెచ్చి నీళ్లు అందిస్తామని తెలిపారు.గత ప్రభుత్వం పాల మూరు -రంగారెడ్డి డిజైన్ మార్చి నిర్వీర్యం చేసి ఈ ప్రాంతానికి నీళ్లు రాకుండా చేసిందన్నారు. మిగతా 2లో

# జల్‌పల్లిలో సవితి తండ్రి బాగోతం

## 13 ఏళ్ల చిన్నారిపై అత్యాచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 12):కన్న తండ్రిలా ఉంటా ననుకున్నోడే తన బిడ్డకు శాపంగా మారాడు ఓ ప్రబుద్ధుడు.సవతి ప్రేమ చూపుతూ తన 13 ఏళ్ల కూతురిపై పలు మార్లు అత్యాచార ప్రయత్నం చేశాడు. ఈ ఘటనపహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. వివరాల ప్రకారం.జల్ పల్లికి చెందిన భార్యాభర్తలకు కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వారికి 13 సంవత్సరాల కూతురు ఉంది. పెళ్లయినా కొన్ని సంవత్సరాలు బాగానే సాగిన వీరి కాపురం, రానురాను కలతలు రేగాయి, తరచు గొడవలు జరుగుతుండడంతో భార్యాభర్తలు విడిపోయారు. దీంతో కూతురు తల్లి వద్దనే ఉంటుంది. కూతురుతో కలిసి ఉంటున్న ఆమె ఆటో డ్రైవర్ ను రెండో వివాహం చేసుకుంది. తన మొదటి భర్త ద్వారా జన్మించిన కూతురుతో పాటు, రెండవ భర్తతో కలిసి జల్ పల్లిలో నివాసముంటుంది. అయితే రెండవ భర్త ద్వారా కూడా ఇద్దరు కూతుళ్లు జన్మించారు. పెద్దకూతురు మూడు సంవత్సరాలు, చిన్న కూతురు ఒక సంవత్సరం వయసు కలిగి ఉంటుంది. తన ఇద్దరు కూతుళ్లను ఇంటి వద్దనే ఉంచి చిన్న కూతురును తీసుకొని విల్లాస్ లో పాచి పనులు చేసేది. అయితే తన భార్య మొదటి భర్త సంతానం 13 ఏళ్ల చిన్నారిపై గత వారం రోజులుగా రెండవ భర్త అసభ్యకరంగా ప్రవర్తించ సాగాడు. పలుమార్లు అత్యాచార యత్నానికి ప్రయత్నించాడు. ఇదంతా గమనించిన మూడేళ్ల చిన్న కూతురు జరిగిన విషయాన్ని తల్లికి వివరించింది. వెంటనే తన 13 ఏళ్ల కూతురును అడగగా సవితి తండ్రి చేసే బాగోతాన్ని బయటపెట్టింది. వెంటనే తన రెండవ భర్త పై పహాడీషరీ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# మేడ్చల్ జోన్ నూతన డీసీపీగా నిఖితా పంత్

- 2017 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన నిఖితా పంత్

- మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ధర్మపత్ని నిఖితా పంత్



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12) :మేడ్చల్ జోన్ నూతన డీసీపీగా నిఖితా పంత్ గురువారం పేట్ బషీరాబాద్ లో గల తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన 2017 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన నిఖితా పంత్ మాట్లాడుతూ ప్రజలకు మంచి సేవలు అందించేందుకు ప్రజలందరి సపోర్టు అవసరమన్నారు. నేరాలు జరగకుండా తగు చర్యలు తీసుకునేందుకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని అందుకు ప్రజల మద్దతు ఉండాలనీ, ప్రజలని మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పెట్టే ఎంతటి వారైనా విడిచిపెట్టే సమస్య లేదన్నారు. అనుమానిత వ్యక్తుల నుంచి ఎవరైనా ఇబ్బందులకు గురైతే ఎంతటి వారైనా 8712663025 అనే నంబర్ కు సమాచారం ఇవ్వాలని "సూర్య దినపత్రిక ప్రతినిధి శివ"కి ప్రత్యేకంగా తెలిపారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ ను కొనసాగిస్తామని, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీసింగ్ వర్తించదని డీసీపీ నిఖితా పంత్ అన్నారు. కీలక బాధ్యతలు చేపట్టిన నిఖితా పంత్ :2017 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన నిఖితా పంత్ తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాజర్షి షా ధర్మపత్ని. ఇదిలా ఉంటే నిఖితా పంత్ తన విధులలో ఎవరినైనా ఎంతటి వ్యక్తినైనా లెక్కచేయకుండ ముక్కుసూటిగా వ్యవహరించే వ్యక్తిత్వం. ఐపీఎస్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ లో కీలక అధికారిగా అనంతరం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ విభాగంలో డీసీపీగా పనిచేసిన అనంతరం మేడ్చల్ డీసీపీగా గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.

# వికారాబాద్‌లో పట్టుబడ్డ 60 కేజీల గంజాయి

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారి నవీన్ చంద్ర



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 12)ః గంజాయి నింపి బెడ్ సీట్ల మాదిరిగా తయారు చేసి ఎవరికి అనుమానం రాకుండా వాటిపై నిద్రిస్తూ గుట్టుచప్పుడు కాకుండా సాధారణ ప్రయాణికుల మాదిరిగా కోణార్క్ ఎక్స్ ప్రెస్ లో గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను వికారాబాద్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్న సంఘటన శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారి నవీన్ చంద్ర తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలులో గంజాయి తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేశామన్నారు. గంజాయిని కిలో, రెండు కిలోలు, మూడు కిలోల చొప్పున ప్యాకింగ్ చేసి బెడ్లుగా తయారు చేసి రిజర్వేషన్ చేసుకున్న వారి సీట్ల పై వేసుకుని పడుకున్నారని చెప్పారు. అనుమానం వచ్చి వారి బెడ్లను తనిఖీ చేశామని, వారి నుండి సుమారుగా 60 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితులు ఆంధ్ర రాష్ట్రం పలాస నుండి పూణే వరకు రైలులో ప్రయాణించేందుకు టిక్కెట్లు తీసుకున్నామని చెప్పారు. నలుగురు నాలుగు బెడ్ సీట్లను రైల్వే బెర్తులలో పరుచుకొని వాటి పైనే నిదిరించి సాధారణ ప్రయాణికుల మాదిరి ప్రయాణిస్తున్నారని తెలిపారు. వికారాబాద్ రైల్వే స్టేషన్లో ఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి దాడి చేసి పట్టుకున్నామని చెప్పారు. వారి వద్ద నుండి రూ.20 లక్షల విలువ గల సుమారు 60 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. విచారణ అనంతరం ఎన్డిపిసి యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు. ఈ దాడిలో వికారాబాద్ పట్టణ సిఐ రాఘువీణ, వికారాబాద్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్సై కోటేశ్వర్ ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం చేసిన గత పాలకులు



**మొదటిపేజీ తరువాయి...** పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు డిజైన్ మార్చి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు నీళ్లందిస్తామన్నారు. ఐదేళ్లలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

స్వామి వివేకానంద యువతకు ఆదర్శం....

స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద చూపించిన మార్గంలో పయాణించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. వివేకానంద స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.... మేథాస్సుకు మారుపేరు స్వామి వివేకానంద అని, మందలో ఒక్కడు కాదు వందలో ఒక్కడిగా ఉండాలని ఆనాడే స్వామి వివేకానంద తెలిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.... భారతదేశంలో యువత ఉక్కు ఖండరాలతో ఉండాలని స్వామి వివేకానంద కోరిక అని సనాతన ధర్మం కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... స్వామి వివేకానంద స్ఫూర్తితో చేవెళ్లలో విగ్రహం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, హిందూ సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి మాట్లాడుతూ.... మహనీయుల గురించి నేటి తరాలకు తెలుపాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి వ్యక్తి దేశానికి శక్తిలాంటి వారన్నారు. స్వామి వివేకానంద ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీం భరత్, పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, వక్తాలు భాస్కరయోగి, మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ సున్నపు వసంతం, దాతలు మల్గారి రమణారెడ్డి, అత్తెల్లి విఠల్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, మంగలి బాల్‌రాజ్, గోపాలాచారి, సర్పంచ్ రమేష్‌గౌడ్,మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, సొసైటి డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, నాయకులు, గ్రామస్థులు తదితరులున్నారు.

# వివేకానంద వాక్కులు ఎన్నటికీ స్ఫూర్తిదాయకమే : చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్

మొయినాబాద్ మేజర్ న్యూస్ :స్వామి వివేకానంద వాక్కులు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని నిరంతరం కృషితో ఉన్నత శిఖరాలకు ఎదగాలని యువతకు ఆయన అప్పట్లో ఎన్నో వేదికల్ల పై బోధించారని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. స్వామి వివేకానంద 131 జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలోని ఆయన విగ్రహానికి నివాళులు అర్పించే కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు బైకన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో భీమ్ భరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ వివేకానందుడి జన్మదినమైన జనవరి 12వ తేదీన 1985 నుంచి ఏటా జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఆధునిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి జీవితంలో ముందడుగు వేసేలా యువతరాన్ని చైతన్య పరచడమే యువజన దినోత్సవం లక్ష్మన్నారు. దేశ నిర్మాణానికి మూల స్తంభం లాంటి యువతరంలో స్ఫూర్తి నింపడానికి స్వామి వివేకానంద అనేక ఉత్తేజకర ప్రసంగాలు చేశారని గుర్తు చేశారు. స్వామి వివేకానంద ఆశయాలను అనుసరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క యువతపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో ఇలాంటి మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వలన వారి చరిత్ర ప్రజలకు తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



గ్రామ పెద్దలు ముదిగొండ రవి యాదవ్ పార్టీ సీనియర్ నాయకులు ముదిగొండ రవి యాదవ్, ఫైలు శ్రీనివాస్, బాబురావు, గ్రామ అధ్యక్షుడు రమేష్, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు నరేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంజర్ల శేఖర్, నాయకులు షాబాద్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బుర్రకాయల నరేష్, ఉపాధ్యక్షుడు రోహిత్, ప్రధాన కార్యదర్శి వినయ్ గౌడ్ సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆ నాలుగు గ్యారంటీలు అమలు చేస్తాం

## - ప్రణాళికలు రూపుదారుస్తుంది త్వరలోనే అమలు : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పాలనను మొదలు పెట్టిన నాటి నుండి అతి తక్కువ కాలంలోనే రెండు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల మెప్పును పొందడం జరిగిందని, మిగిలిన ఆ నాలుగు గ్యారెంటీలను కూడా త్వరలోనే అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల కార్యక్రమంలో పాల్గొన్నారు. వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాలను ఆ ఫౌండేషన్ చైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి, అజితా రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌వన్ ఫౌండేషన్ ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ పాలనలో నూతన రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పడం తప్పా, ఎక్కడా లబ్దిదారులకు పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తే రాష్ట్రంలో సుమారు 1.6 కోట్ల దరఖాస్తులు వచ్చాయన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఆ నాలుగు గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల ప్రభుత్వం కాదని, ఇది ప్రజల ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజే ఆరు గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10లక్షల పెంపు ఫైళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి సంతకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వమని నిరూపించారన్నారు. నియోజకవర్గానికి రూ. 10కోట్లు నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని, ఆ నిధులను ప్రజలకు అత్యవసరమున్న పనులకు ఉపయోగిస్తామని చెప్పారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, జడ్పిటిసి మర్రి నిత్య, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం జడ్పిటీసీ మహిపాల్, సర్పంచ్‌లు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, జగన్ రెడ్డి, జంగయ్య యదవ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి, ఎంపీటీసీలు జయానందం, శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండా వాజీద్, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్, హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు వింజమూరి రాంరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అద్యక్షురాలు గుండెమోని జయమ్మ, చీమల జంగయ్య యాదవ్, గుండెమోని మల్లేష్, ఏర్పుల రాజు, కందకట్ల జైపాల్ రెడ్డి, వీరేష్ గౌడ్, అశ్వాల బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పుకు యువత నడుం బిగించాలి

## -ఏబీవీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి యామవోని కరుణాకర్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 12): సమాజ మార్పుకు యువత నడుంబించాలని ఏబీవీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి యామవోని కరుణాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వైష్ణవి ఫంక్షన్ హాల్ లో స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా ఆయన ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవలో భాగస్వాములు కావాలన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాయిని సత్యనారాయణ, పొట్టి శ్రీరాములు, బీరప్ప, ఏబీవీపీ నాయకులు పృథ్వి, సాయి చరణ్, సంజీవ రెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 12); యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి మహనీయుడు స్వామి వివేకానంద అని స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి కొనియాడారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివేకానంద కాలనీ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతర్జాతీయ వేదికపై భారతీయ ఆధ్యాత్మికతను చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. యువతకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. దేశ ప్రతిష్టలను విశ్వవ్యాప్తంగా చైతన్య మూర్తి స్వామి వివేకానంద మహనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కాలనీ కమిటీ అసోసియేషన్ సభ్యులు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణతో ప్రజలకు ఎంతో ఉపయోగం



కేశంపేట్ మేజర్ న్యూస్ (జనవరి 12) :మండల కేంద్రంలో శుక్రవారం రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇండ్లకు మార్కింగ్ చేస్తున్న అధికారులు, గ్రామ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురేష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీరేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### భక్తి భావంతో ప్రజలు మెలగాలిః ఎమ్మెల్యే



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 12)ః యాలాల మండలంలోని దేవనూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలు అమ్మవారి అనుగ్రహం తో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. గ్రామ దేవతల జాతర ద్వారా అన్ని మతస్తులు కలిసి మెలిసి చేసుకోవడం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంద న్నారు. అంతకు ముందు గ్రామస్తులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని డప్పు బ్యాండ్ వాయిదాలతో ఊరేగింపుగా అమ్మవారి దగ్గరికి ఘనంగా స్వాగతంగా తీసుకువచ్చారు. అనంతరం పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భీమయ్య, గ్రామ పెద్దలు కిషన్ రావు, కాంగ్రెస్ యువ నాయకులు కిరణ్, కాసిం, బోయిని నరేందర్,నరసింహ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12)ః కుల్కచర్ల మండల కేంద్రంలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యువత జాతీయ విలువలు కలిగిన పౌరులుగా, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా జీవన విధానాన్ని కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, గుండుమల్ల రాజేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోల్సని శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, బీజేపీ మండల అధ్యక్షులు గదే మహిపాల్, ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, మండల గౌడ సంఘం అధ్యక్షుడు మల్లె కృష్ణయ్య గౌడ్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి,గాంగ్య నాయక్, కాంగారు ఆంజనేయులు, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,



వార్డ్ మెంబర్ కాటన్ పల్లి మహిపాల్, ఎద్దుల సంతోష్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీను, నాగని వెంకట్రాములు, భోగం శ్రీశైలం, సంగప్ప, ఉడికె ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల ముగింపులో రాజకీయ ప్రముఖులు

★ ప్రత్యేక పూజలలో పాల్గొన్న ముద్దాయిపేట్ గ్రామంలో సర్పంచ్‌లు



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 12) యాలాల మండలంలోని ముద్దాయిపేట్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ సర్పంచులు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు పాల్గొని మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలు అమ్మవారి అనుగ్రహంతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. గ్రామ దేవతల జాతర ద్వారా అన్ని మతస్తులు కలిసిమెలిసి చేసుకోవడం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దాయిపేట్ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్,జుంటుపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి, అన్న సాగర్ రత్నమ్మ రవీందర్, అగ్గనూరు వెంకటయ్య, మాజీ సర్పంచ్ బిచ్చన్న గౌడ్, జీవనగి మధుసూదన్ రెడ్డి, నర్సిరెడ్డి పర్వతపల్లి తదితర సర్పంచులు పాల్గొన్నారు.

## మేడ్చల్ టి.ఎన్.జీ.వో యూనిట్ అధ్యక్షులుగా శ్రీనివాస్ ఎన్నిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,12): టి.ఎన్.జీ.వో మేడ్చల్ యూనిట్ అధ్యక్షులుగా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో, జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్ ఆద్వర్యంలో ఎన్నిక జరిగింది. ఇందు లో మేడ్చల్ యూనిట్



కార్యదర్శి గావై.మల్లేశం, కోశాధికారిగా డి.ప్రకాశ రావు, ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రటరీగా పి.ప్రమీలా దేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వై.కసి రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా ఎస్. మల్లికా ర్జున, ఈ.సీ. మెంబర్స్‌గా కె.స్పందన, జి.కల్పనలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికై న సభ్యులందరికీ జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్ ఉత్తర్వులు అందజేసి, సత్కరించారు. ఉద్యోగుల సమస్యల పట్ల మరింత నిబద్ధతతో ఉండాలని సూచించారు.





నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు వేస్ట్ గాంధీ నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీ శనివారం జరిగాయి. ఈ మేరకు కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా నాగారం చైర్మన్ చంద్ర రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ లు విచ్చేశారు. ముగ్గుల పోటీలో విజేతలకు 1,2,3, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు...

కీసర,మేజర్ న్యూస్.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా...జరభద్రం

మొదటి పేజి తరువాయి

- ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదాఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.
- ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.
- విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.
- ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.
- బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.
- గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.
- విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.
- ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.
- ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకొని, వాచ్ మెన్ లేదా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.
- సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సిసి కెమెరాలను ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది.
- ప్రజలు ఇండ్లలోనుండి బయలు దేరేముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం, షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రతలు పాటించాలి.
- ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధి లోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్‌లు ప్రజలు తమ సెల్ ఫోన్‌లలో ఉంచుకోవాలి
- అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్‌కు గాని సంబంధిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.

రోడ్డు నియమాలను పాటిస్తూ జాగ్రతగా వాహనాలను నడుపుతూ ప్రశాంతంగా, క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరుకొని సంతోష కరంగా పండుగను జరుపుకోవాలని ఆయన తెలిపారు. ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చు అని సంతోష కరమైన పండుగ ను ముందస్తు జాగ్రతలతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా జరుపుకోవాలని తెలిపారు.

## సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా.. అయితే జాగ్రత్త

★ చేన్గోముల్ ఎస్ఐ గిరి



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 12)ః సంక్రాంతి పండుగ కు ఊరు వెళ్తున్న వారందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని చేన్గోముల్ ఎస్సై గిరి తెలిపారు. మండల పరిధిలోని ప్రజలకు ఒక ప్రకటనలో తగు సూచన సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విలువైన వస్తువులు డబ్బు బంగారం వెండి ఆభరణాలు ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని అన్నారు. పండగకు సొంత ఊరికి లేదా బంధువుల ఇంటికి వెళ్లేవారు. ముఖ్యంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టకూడదన్నారు. ఇంటి పక్క వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఊరు వెళ్తున్నారా.. అయితే జర భద్రం దోమ ఎస్ఐ రవి గౌడ్



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 12)ః సంక్రాంతి పండుగ కు ఊరు వెళ్తున్న వారందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమ ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. మండల పరిధిలోని ప్రజలకు ఒక ప్రకటనలో తగు సూచన సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విలువైన వస్తువులు డబ్బు బంగారం వెండి ఆభరణాలు ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని అన్నారు. పండగకు సొంత ఊరికి లేదా బంధువుల ఇంటికి వెళ్లేవారు. ముఖ్యంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టకూడదన్నారు. ఇంటి పక్క వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# జాతీయ యువజన దినోత్సవం

▶▶ స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ▶▶ ప్రపంచాన్నే మార్చేస్తాను...అని చెప్పిన గొప్ప మేధావి స్వామి వివేకానంద



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 12); ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన మహనీయులు స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ వివేకానంద ఎక్స రోడ్ (శ్రీ లలిత నగర్ చీ రోడ్ ) స్వాగత్ గ్రాండ్ హోటల్ దగ్గర స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మహనీయులు స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలలో ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై, లార్డ్స్ ఒలింపియాడ్ విద్యార్థులచే మహనీయుల దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని గొప్పగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద తోపాటు మహనీయులను మనం గుర్తించు కుంటున్నామంటే ఎంతో త్యాగం చేస్తే ఇప్పటివరకు గుర్తుంటారు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ దేశం కోసం ఈ ధర్మం కోసం పనిచేద్దామని తెలుపుతూ స్వామి వివేకానంద నంద ఆశలను నెరవేర్చుదామని ఆయన అన్నారు. ముఖ్య అతిథులలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.... ఇనుప కండరాలు, ఉక్కు నరాలు వజ్ర సంకల్పం కలిగిన వంద మంది యువత నాకు లభించినట్లయితే ప్రపంచాన్నే మార్చేస్తాను.. అని చెప్పిన గొప్ప మేధావి మహనీయులు స్వామి వివేకానంద అని కొనియాడారు.



చేతనైనంత పనిచేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. లార్డ్స్ స్కూల్ విద్యార్థులు దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని ప్రదర్శిస్తూ స్వామి వివేకానంద వేషధారణలో దేశ స్వతంత్ర సమరయోధుల వేషధనాలతో చిన్నారులు సంస్కృతికి కళా ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి , రాష్ట్ర బంజారా సంఘం నాయకులు మూడవత్ దీప్లాల్ చౌహాన్ , కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప , సిద్దాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్ రెడ్డి, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, బైగల్ల బాలమణి, కొంద్రు గౌరీ శంకర్,ఉయ్యాల నవీన్ గౌడ్,ధరంకార్ జ్యోతి కిషోర్, టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి , జ్ఞానేశ్వర్ చారి, జంగయ్య, సుర్వీలత శేఖర్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ సిద్దాల పెద్ద బీరప్ప, కాంటెస్ట్ కార్పొరేటర్లు అర్జున్, అబ్బనమోని గోపి యాదవ్, దయానంద్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ , సీనియర్ నాయకులు మామిడి సుదర్శన్ రెడ్డి, బైగల్ల ఓం ప్రకాష్ ,ఇంద్రసేనారెడ్డి, సత్యం , పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సుర్వి శేఖర్ గౌడ్ ,తొల్పూరి నరసింహ్మా యాదవ్, నూకం వెంకటేష్ ముదిరాజ్ , బక్కతట్ల కృష్ణ యాదవ్ కడారి దశరథ యాదవ్,భీమరాజు బిక్షపతి, సూదీప్ యాదవ్ , డోలా రమేష్ లార్డ్స్ ప్రిన్సిపల్స్ సతీష్ గౌడ్ , కిషన్ రావు, లార్డ్స్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వివిధ కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ ఎర్ర జెండా

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 12) ఃపేదలకు అండ ఎర్ర జెండా అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి అన్నారు. మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ గేట్ సమీపంలో సీపీఐ పార్టీ జెండా ఎగరవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీపీఐ ఏర్పడి 98ఏళ్లు అవుతుందని, ఎక్కడ పేదవాళ్లకు కష్టం వచ్చిన అక్కడ సీపీఐ పార్టీ పోరాడుతుందన్నారు. సీపీఐ అధికారంలో ఉన్న లేకున్న రైతుల కోసం, కర్షకుల కోసం, కార్మికుల కోసం, హక్కుల కోసం కొట్లాడుతుందన్నారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతుందని, ప్రజల కొనుగోలు శక్తి రోజురోజుకు తగ్గుతుందన్నారు. అధిక ధరలతో మోడి ప్రభుత్వం పేదవాడి నడ్డి విరుస్తుందన్నారు. అనంతరం మల్లారెడ్డిగూడ గ్రామ శాఖను ఎన్నుకున్నారు. గ్రామ కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా పి. వెంకటయ్య, సభ్యులుగా సత్తయ్య, విఠలయ్య, నర్సింహులు, అంజయ్య, శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, నాయకులు అంజయ్య, మంజుల, శివకృష్ణచారి, ఆనంద్, శ్రీశైలం, లలిత, యాదమ్మ, వెంకటయ్య, సుగుణమ్మ, స్వరూప, ప్రియా,బాలమణి ఉన్నారు.

## వెంకమ్మగూడలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 12): నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో శుక్రవారం వివేకానంద యూత్ అధ్యక్షులు మొగిలిగిద్ద దేవేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కుమ్మరి సురేష్, దయాసాగర్‌ల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్‌గౌడ్, ఉపసర్పంచ్ మధుగౌడ్, వార్డుసభ్యులతో పాటు వివేకానంద యూత్ సభ్యులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజనీత వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ వివేకానందుడి జీవితం యువతకు అదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు, నాయకులు, యూత్ సభ్యులు గుండాల సాములయ్య, వడ్డే శ్రీను, వడ్డే అంజయ్య, బండ కుమార్, జగన్, మహేందర్, వెంకటేష్, శ్రీను, కృష్ణ ,అనిల్, నారాయణ, రాజు, అనిల్, శ్రావణ్, యాదయ్య, శ్రీను, సుధాకర్, రాజు, నరేష్, నవీన్, భగవాన్, రాజు, శ్రీశైలం, రామయ్య, ప్రభాకర్, రాజేష్, కృష్ణ, శ్రీను, వంశీ, అనిల్, వినయ్, రాజు, శ్రీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కంఠం భూమిని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మనవి చేసిన బాచుపల్లి గ్రామస్తులు**

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12) కందుకూరు మండలం బాచుపల్లి గ్రామములో 6-15 గుంటలు గ్రామ కంఠం భూమిని పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్తులు మనవి చేశారు. శుక్రవారం బాచుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవులపల్లి కృష్ణ ఆధ్వ ర్యంలో కేఎల్ఆర్ అక్బర్ ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాచుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ కంఠంపొలం 6- 15 గుంటల భూమి విషయంపై 2006 నుండి నేటి వరకు మాజీ మంత్రి, జిల్లా కలెక్టర్, డిపిఓ, డిఎల్పిఓ, ఆర్డిఓ తాహ సీల్దార్, ఎం పిడివో లకు, ప్రజాప్రతినిధులకు ఎన్నో దరఖాస్తులు ఇచ్చిన కూడా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని,వారి నుండి ఎలాంటి సమాధానం రాలేక పో యిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారం ఉన్న మా గ్రామ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కానీ,ఇంటి స్థలం ఇవ్వలేకపోయారని వివరించారు. గ్రామకంఠ భూమిని గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలకు పంచాలని ఇండ్ల పట్టాలు ఇవ్వాలని,



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని కెఎల్ఆర్ కోరినట్లు నాయకులు తెలిపారు. దీనికి ఆయన సాను కూలంగా స్పందించి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కె ఎల్ఆర్ కలిసిన వారిలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగ రెడ్డి, అంబేద్కర్ అధ్యక్షుడు కందుకూరు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కొంతం యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షులు మద్దెల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్ట మోని శంకరయ్య, కత్తుల రాజశేఖర్, కత్తులశ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**- వివేకానంద యూత్ అసోసియేషన్‌కు రూ.60 వేలు అందించిన ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 12) : స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ మేరకు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడు నేటి యువతకు ఆదర్శనీయుడని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపులి కిషన్ అసోసియేషన్‌కు రూ.60 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ తోలుకట్ట కృష్ణ, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మాజీ సర్పంచ్ ఆర్.నర్సింహ్మా, దుబ్బాల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నార్సింగి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్, నాయకులు ఎన్.రాజేందర్, డి.శివరాజ్, దుద్దాల రాజు, ఎం. వెంకటేష్, తలారి నరేష్, ఎం.శేఖర్, జీ.రవి, పి.శ్రీరామ్, శంకరి కుమార్, ఎం.శ్రీకాంత్, బీ.నరేష్, కే.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## డమరుక శైలిక వర్ణం వీడియో ప్రోమో ఆవిష్కరణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 12) ఃచేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన బర్కని మల్లేష్ డమరుక శైలిక వర్ణం పాటతో ఆకట్టుకున్నాడు. ఓం నమః శివాయ గెటప్‌లో తన విశ్వరూపాని చూపాడు. డమరుక శైలిక వర్ణం వీడియో ప్రోమోను శుక్రవారం సినీ గాయకులు రవివర్మ, హాస్య నటుడు రచ్చరవి, ప్రముఖ వక్త భాస్కరయోగి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 15న ఎస్ఎస్ శ్రీధర్ క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ విడుదల చేయనున్నారు. డమరుక శైలిక వర్ణం పాట ప్రోమో పలువురిని ఆకట్టుకుంది.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

## పూజలు, నివాళులు అర్పించిన నాయకులు



తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 12)ః భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసిన స్వామి వివేకానంద అందరికి ఆదర్శప్రాయుడని తాండూరు మండలనాయకులు పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు మండలంలో నారాయణపూర్ గ్రామంలో స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవాలు, జాతీయ యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నారాయణ పూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. గ్రామంలోని వివేకానంద విగ్రహానికి సంఘం అధ్యక్షుడు ఉప్పరి రాజు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని యువకులకు రాజు క్రికెట్ కిట్టు ను అందజేశారు. నారాయణ పూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. గ్రామంలోని వివేకానంద విగ్రహానికి సంఘం అధ్యక్షుడు ఉప్పరి రాజు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని యువకులకు రాజు క్రికెట్ కిట్టు ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడుస్తూ యువత సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వివేకానందుని ఆదర్శంగా తీసుకొని మెలిగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, ఉప్పరి నర్సింలు, తలారి శ్రీశైలం, ఎర్ర శీను, వడ్ల నాగరాజు, బత్తెపు వెంకటప్ప లు పాల్గొన్నారు నర్సింలు, తలారి శ్రీశైలం, ఎర్ర శీను, వడ్ల నాగరాజు, బత్తెపు వెంకటప్ప లు పాల్గొన్నారు.

# కోటపల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## అసెంబ్లీ స్పీకర్‌ను కోరిన కోటపల్లి సర్పంచ్ విజయలక్ష్మి



కోటపల్లి మేజర్ న్యూస్ (జనవరి 12)ః కోటిపల్లిని అభివృద్ధి పరిచేందుకు నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోటపల్లి సర్పంచ్ నక్కల విజయలక్ష్మి కోరారు. శుక్రవారం అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను హైదరాబాదులోని ఆయన నివాసంలో కోటపల్లి సర్పంచ్ నక్కల విజయలక్ష్మి మాజీ మత్స్య శాఖ అధ్యక్షులు నక్కల బందయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛం అందించారు. అభివృద్ధిలో కోటపల్లి వెనుకబడిందని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు నిధులు కేటాయించాలని ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకుపోగా.. సానుకూలంగా స్పందించిన ఆయన తప్పకుండా నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

# తాండూరు పట్టణ అభివృద్ధి కోసం అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- పాత కొత్త నిధులతో అభివృద్ధిని వేగవంతం చేయాలి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 12)ః తాండూరు పట్టణం అభివృద్ధి కోసం అధికారులతో పాటు కౌన్సిలర్స్ సమన్వయంతో ఉంటూ అభివృద్ధి ని వేగవంతం చేయాలి అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరులో శుక్రవారం నాడు అదికారులు, కౌన్సిలర్స్, నేతలతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధ్భంగా అయన మాట్లాడుతూ... తాండూరు మున్సిపాలిటీలో ఉన్నా36 వార్డుల్లో గల సమస్యలపై మరియు భవిష్యత్తు అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలి అని అన్నారు. పాత కొత్త నిధులతో అభివృద్ధి వేగవంతం చేయాలి అని ఆయన చెప్పారు. అసంపూర్తిగా ఉన్నా పనుల పై దృష్టి పెట్టాలి అని అన్నారు. డ్రైనేజీ, రోడ్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ అభివృద్ధి పై పూర్తి నివేదిక ఇవ్వాలని కమిషనర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అదికారులు, పలువురు కౌన్సిలర్స్, కాంగ్రెస పార్టీ నేతలు మురళీ కృష్ణ గౌడ్, బాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, అభిబ్ లాలా, ఉత్తమ చంద్, నర్సింహులు, అబ్దుల్ రాహూపు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యా పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమైనది

- తాసిల్దార్ ప్రవీణ్ కుమార్
- సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

బంట్వారం, మేజర్‌న్యూస్ (జనవరి 12)ః బంటారం మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమైనదని అన్నారు. సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ బాసటగా నిలుస్తున్న వారధి పత్రికలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో సుశీల్ కుమార్ సిందే, ఆర్ ఐ తుల్జారాం, వినయ్ భాస్కర్, రాజేందర్, మహమ్మద్ అలీ, నరసింహారెడ్డి, బంటారం సూర్య రిపోర్టర్ సాయిలు, డిడిసి న్యూస్ జర్నలిస్ట్ అంజి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాకర్ బోల్తా..వ్యక్తి మృతి



మృతి చెందిన దయాకర్ రెడ్డి(ఫైల్ ఫోటో).



బోల్తాపడిన ట్రాక్టర్.

నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 12):ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది.నవాబ్‌పేట్ ఎస్సై భరత్ భూషణ్ కథనం మేరకు.. పులుమామిడి గ్రామానికి చెందిన దయాకర్ రెడ్డి (45) ట్రాక్టర్ తో పొలం దున్నడానికి వెళ్తున్న సమయంలో రోడ్డు పక్కనే ఉన్నటువంటి గుంతలో ట్రాక్టర్ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో టాక్టర్ నడుపుతున్న దయాకర్ రెడ్డి టాక్టర్ కింద పడిపోవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.మృత్యుడి అన్న సుధాకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు.

# గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జిగా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



అదనపు కలెక్టర్ రాహుల్ శర్మకు స్వాగతం పలుకుతున్నగ్రంథాలయ స్టాఫ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 12)ః రాష్ట్ర ప్రభుత్వం 32 మంది గ్రంథాలయ సంస్థ చైర్మన్ లను తొలగించిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జిగా గురువారం బాధ్యతలను సేకరించారు. అనంతరం గ్రంథాలయ సంస్థ సెక్రటరీ సురేష్ తో గ్రంథాలయానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గ్రంథాలయానికి సంబంధించి పాఠకులకు అందుతున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల సంస్థ సెక్రటరీ సురేష్ బాబు, డిప్యూటీ లైబ్రరీయన్ కిషన్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన జాతీయ విద్యావిధానం (2020) రద్దు చేయాలి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



మేడిపల్లి మేజర్ న్యూస్: బీజేపీ అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిల్లీ జంతర్ మంతర్ వద్ద ఛలో పార్లమెంట్ నిర్వహించారు.దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి తరలి వచ్చిన వేలాది మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని బీజేపీ అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపారు.గత పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం ద్వారా పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోందని తెలిపారు.విద్యా కాషాయీకరణకు,విద్యా ప్రైవేటీకరణ చేసి మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తారని విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టారు.




# ఇసుక డంపులు సీజ్ చేసిన పోలీసులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 12): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మహంతీపూర్ గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 4 ట్రాక్టర్‌ల ఇసుకను పోలీసులు సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను డంపు చేశారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకొని గ్రామ వీఆర్‌ఏల సహకారంతో డంపులను సీజ్ చేసినట్లు ఎస్సై శంకర్ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



ఇసుక డంపులను సీజ్ చేసిన ఎస్సై శంకర్

# యాచారంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

- ప్రజల కోసం ప్రజా పాలన - ఫార్మసిటీ రద్దు చేశాం.. రైతుల భూములను తీసుకోము : ఎమ్మెల్యే రంగారెడ్డి

- యాచారం మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు -ఎమ్మెల్యే. ఎంపీపీ కొప్పు సుకన్య భాష



యాచారం మేజర్ న్యూస్ (జనవరి 12): యాచారంలో కళ్యాణ లక్ష్మి. షాద్ ముబారక్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట తాసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. మండలంలో 22 మందికి సుమారు 22 లక్షల నిధులతో కళ్యాణ చెక్కులు. షాద్ ముబారక్ ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాలను మాట తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నారు. ఆశ పడ్డ తెలంగాణ రాలేదని.. ప్రజలు గోస బడ్డ తెలంగాణ వచ్చిందన్నారు. ప్రజల అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు సేవ చేయకుండా వారి అభివృఎద్ధి కోసం పని చేసుకున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులలో అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాన్ని అవకాశం కల్పించాం. యాచారంలో ఫార్మసిటీ రద్దు చేస్తామని చెప్పారు. రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తాం. ప్రతిపక్షాల గాలి మాటలు నమ్మొద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో ప్రజా పాలన ఉంటుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు. పింఛన్లు. ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే వాగ్దానం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత మొదటిసారిగా ఎమ్మెల్యే రంగారెడ్డి కార్యక్రమానికి రావడం పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు తాసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి. శాలువా కప్పి సన్మానించారు యాచారం మండల ప్రజలకు ఎమ్మెల్యే తో పాటు ఎంపీపీ కొప్పు సుకన్య సంక్రాంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. ఎంపీడీవో విజయలక్ష్మి. డిటి కీర్తిసాగర్. ఆర్ ఐ రామకృాఎష్ణ. సర్పంచులు పడకంటి కవిత. ఉదయశ్రీ. కంబాల పెల్లి సంతోష. ఎంపిటిసిలు ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్. అరవింద్ నాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృాఎత సాగర్. ఉప్పల భాస్కర్. లిక్కి శ్రీనివాస్ రెడ్డి. నాయిని సుదర్శన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్క నరసింహ. బడే కుమార్. కానమోని జంగయ్య. వరికుప్పల సుధాకర్. అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 12): ఆలిండియా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సభ్యులు, ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రియాంకగాంధీ జన్మదిన కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులు, ప్రజలకు పంపిణిగావించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ ఇందిరమ్మ వారసురాలిగా దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయంగా ప్రియాంకగాంధీ నిర్వీరామంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏఐసిసి అధిష్టాన మార్గదర్శకత్వంలో రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు 17 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్‌బాబా, కడ్తాల్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు బీచ్యనాయక్, చేగూరి వెంకటేష్, లక్ష్మయ్య, మాలే మల్లేష్, , క్యామ శేఖర్, భాస్కర్ రెడ్డి, మల్లయ్య, బిక్షపతి , చందోజి, యాదయ్య, అజ్గర్ అలి, మహేష్ , కృష్ణ, క్యామ రాజేష్, శంకర్, ఇమ్రాన్ బాబా, రాజేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, భరత్ యాదవ్, పాత్లావత్ శ్రీను, శ్రీకాంత్, చంద్రశేఖర్, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

జీ.కవిత, రుద్రకుమార్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 12) : ఆశావర్కర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఆశావర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ శ్రామిక రంగారెడ్డి జిల్లా కన్వీనర్ జీ.కవిత, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓను వారు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ మహిళలకు ఎంతో ప్రాధాన్యమైందన్నారు. ఆశావర్కర్ల వేతనాలు నేటికీ చెల్లించలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వేతనాలను చెల్లించాలన్నారు. ప్రభుత్వం సత్వరమే స్పందించి ఇచ్చిన హామీ మేరకు వేతనాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆశావర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు లతా, అరుణ, విజయ, సరిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మాల్‌లో ఘనంగా స్వామి వివేకానందుని జన్మదిన వేడుకలు

- యువకులకు వివేకానందుడు ఆదర్శం

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగోని శివకృష్ణ



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 12): మండల పరిధిలో మాల్ లో స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శుక్రవారం అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దంతుగోని కృాఎష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్వామి వివేకానందుడు నేటి యువతకు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. భారతీయ ఆధ్యాత్మికతను వునర్జీంచడంలో యువశక్తిని చైతన్య పరచడం ఆయన కృాఎషి ఎంతో ఉన్నదని ఆయన వాక్యానించారు. ఆయన బాటలో ప్రతి ఒక్క యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేందర్. గణేష్. వంశీ. రవి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి : సీఐ వెంకటేశ్వర్లు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 12 ) ఆరోగ్యవంతులైన యువతి యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆమనగల్ సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమనగల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం నాయక్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్ లతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా వివేకానంద 161 వ జయంతినీ పురస్కరించుకొని ఆమనగల్లు మున్సిపాలిటీలో ఉన్న వివేకానంద విగ్రహానికి నగర కార్యదర్శి పురుగుల శివ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఏబీవీపీ ప్రముఖ్ రామకృాఎష్ణ, సంఘ సేవకుడు పాపిశెట్టి రాము, కౌన్సిలర్ లు జ్యోతి గోరెటి నరసింహ, దివ్యశ్రీకాంత్ సింగ్, విజయ్ కృాఎష్ణ, ఏబీవీపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కందడి శ్రీరామ్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరటి భరత్, నాయకులు ఓయూ రేవంత్, లండన్ మల్లేష్, కొట్ర సురేష్, మోక్తాల సాయి, మల్లేష్, అంజి, సురేష్, శివా చారి, సుమన్ నాయక్, తరుణ్ నాయక్, బద్రు నాయక్, సీనియర్ నాయకులు మోక్తాల వెంకటయ్య, వడ్డే రాజు, వరికుప్పల శ్రీను, ఎర్రవోలు మహేష్, కట్టుమల్ల విజయ్, బొడ్డుపల్లి శ్రీను, ఆనంద్ పాల్గొన్నారు.



## నేడు ముగ్గుల పోటీలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 11) ఃసంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 13న ఉదయం 9గంటలకు చేవెళ్ల మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొనే మహిళలు ముగ్గులకు సంబంధించిన సామాగ్రిని వారే తెచ్చుకోవాలని సూచించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5వేలు, రెండవ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలతో పాటు షీల్డ్‌లను అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు, మహిళలు పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పామెన జ్యోతిభీంభరత్ హాజరవుతున్నారని తెలిపారు.

## గౌస్‌ను సన్మానించిన మైనార్టీలు



ఆమనగల్ మేజర్ న్యూస్ జనవరి 12 : ముస్లింల అత్యంత పుణ్యక్షేత్రమైన ఉమ్రాకు వెళ్తున్న ఆమనగల్ కు చెందిన గౌస్ మై నుద్దీన్ ను జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అహ్మమ్మద్ హిలాల్ మజీద్ అధ్యక్షుడు గౌస్ మెనుద్దీన్ ఉమ్రాకు వెళ్తున్న సందర్భంగా జామియా మజీద్ లో శుక్రవారం నమాజ్ అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొని పూలమాలలు శాలువాలు తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఆబేదు హుస్సేన్, అలీబేగ్, నూరుద్దీన్, చోటే బేగ్, బాబా షర్ఫుద్దీన్, ఖాదర్ ఖాద్రి, సయ్యద్ ఖలీల్, రజాక్, అఫ్జల్, జబ్బార్, సమద్, నయీమ్, ఖాదర్, జాంగిర్, రహీం, మజీద్, జహంగీర్, ఖురేషి, ఖాజా మైనుద్దీన్, ఆరిఫ్, పాషా, బాబా తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 12) : సంక్రాంతి ఉత్సవాలను పురస్కరించుకొని భావ్‌సార్ క్షత్రియ కులస్థులు పెద్ద సంఖ్యలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా మండలికి ఇచ్చిన వాగ్దానం మేరకు మహిళలు అడగగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

# వికారాబాద్ ఎక్సైజ్ శాఖాలో ఎం జరుగుతుంది?

- మీడియాకు సరైన సమాచారం ఇవ్వని ఎక్సైజ్ అధికారులు
- వికారాబాద్ ఎక్సైజ్ అధికారులపై అనేక ఆరోపణలు..




వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12): వికారాబాద్‌లోని ఎక్సైజ్ అధికారుల పని తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. చట్ట విరుద్దంగా వ్యవహరించే వ్యక్తులు పట్టుబడ్డప్పటికీ నింధితులను బహిర్గతం చేయడంలో ఎక్సైజ్ అధికారులు విఫలం అవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. తాజాగా జరిగిన సంఘటనలో వారి పని తీరు మరోసారి బయటపడింది. శుక్రవారం వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో హైదరాబాద్ నుండి బొంబాయి వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో సుమారు 60 కిలోల గంజాయి పట్టుబడింది. ఇంత పెద్ద ఎత్తున గంజాయి మూటా పట్టుబడ్డప్పటికి మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.. స్థానిక మీడియా ప్రతినిధులకు పలువురు సమాచారం ఇవ్వడంతో వారు ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్లి వివరాలు సేకరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంత పెద్ద ఎత్తున గంజాయి పట్టుబడితే మీడియా సమావేశం ఏర్పాటు చేసి నింధితుల పూర్తి వివరాలు వెల్లడించవాల్సి ఉంటుంది. కాని మీడియా ప్రతినిధులు ఎక్సైజ్‌కార్యాలయానికి వెళ్లి గంజాయి పట్టుడిన వివరాలు స్వయంగా వెళ్లి అడిగితేనే.. వారు వెళ్లడించడంతో వారి పని తీరు మరోసారి బయట పడింది. ఇలా ఎక్సైజ్ అధికారులు వారి ఇష్టానుసారంగా వ్యవహరించడంపై వారిపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**గోప్యమెందుకు..?**

అక్రమ మద్యం కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల వివరాలు గ్యోప్యంగా ఉంచడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనేక మంది అక్రమ బెల్ట్ షాప్‌లు, మోతాదుకు మించి మద్యం రవాణా, గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు పట్టుబడ్డప్పటికి వారి వివరాలు బహిర్గతం చేయడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇలా గోప్యంగా ఉంచడంలో అంతర్యమేమిటని..? రాజకీయ నాయకుల వత్తిడే కారణమా..? లేదా... వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారా.. అనే ఆరోపణలు ఎక్సైజ్ అధికారులపై వ్యక్తం అవుతున్నాయి.

# యువత వివేకానందుడి మార్గంలో నడవాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు టి.సధానందరెడ్డి
- వికారాబాద్‌లో ఘనంగా వివేకానంద జయంతి



వికారాబాద్‌లో వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సధానందరెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్ (జనవరి12): యువత వివేకానందుడు సూచించిన మార్గంలో నడవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు టి.సధానందరెడ్డి తెలిపారు. వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన వికారాబాద్ గ్రంథాలయంలోని వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క యువత సన్మార్గంలో నడిచి ఉన్నత స్థానంలోకి ఎదగాలన్నారు. వివేకానందుడిని ఆదర్శంగా తీసుకున్న ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని ఆయన తెలిపారు.నిజంగా వివేకానందుడిని మనం ఫాలో అవుతే మన జీవితంలో గొప్ప మార్పు రావడం ఖాయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీదేవి,బీజేపీ నాయకులు నరోత్తంరెడ్డి,శ్రీధర్‌రెడ్డి, మాధవి,తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి 'సూర్య దినపత్రిక' కథనాలు స్ఫూర్తిదాయకం

క్యాలండర్‌ను ఆవిష్కరించిన కాంగ్రెస్ కొడంగల్ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి



నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ కొడంగల్ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్,కొడంగల్‌రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 12): సమాజ అభివృద్ధికి సూర్యదినపత్రిక కథనాలు స్ఫూర్తిదాయకమని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో తన నివాసంలో సూర్యదినపత్రిక నూతన సంవత్సరం 2024 క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యదినపత్రిక ప్రజల నుంచి ఆదరణ పొంది నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజలకు ఉపయోగపడే వార్తలు అందించాలన్నారు. కరోనా కష్టకాలంలో అనంతరం చాలా దినపత్రికలో జిల్లా టాబ్లెట్‌ను బంద్ చేశాయని, కానీ సూర్యదినపత్రిక ఏమాత్రం వెనక్కి తగ్గకుండా జిల్లా టాబ్లెట్‌లను అందించడంతో పాటు మారుతున్న సాంకేతికరంగ పరిజ్ఞానానికి అనుగుణంగా ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఏ పార్టీకి కొమ్ము కాయకుడంఅ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ అధికారులకు, పాలకులకు, ప్రజలకు వారధిగా పని చేస్తూ ప్రజా సమస్యలను తీర్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, అన్నకిష్టప్ప, రఘువర్ధన్‌రెడ్డి, నరేందర్, కొడంగల్, బొంరాస్‌పేట్ విలేఖరులు ఎండీ.ఆబీద్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## 22 సం. తర్వాత ఒకే గూడుకు చేరుకున్న మిత్ర బృందం, ఉపాధ్యాయులు



కొన్నేళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 12): తాండూరులోని విద్యా భారతి స్కూల్ 2001-2002 పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని రెండు దశాబ్దాల తర్వాత దుర్గా గ్రాండ్ హోటల్లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదపూజలు చేసి జ్ఞాపికలను అందజేసి పూలతో ఘనంగా సన్మానించారు. సుమారు 22 సంవత్సరాల తరువాత ఉపాధ్యాయులు, మిత్ర బృందం ఒకే గూడుపు చేయుటకోవడంతో తమ ఆనందానికి అవధులు లేకుండా నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. రెండు దశాబ్దాల మధురమైన క్షణాలను తమ స్మృతులను గుర్తుకు తెచ్చుకొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రభులింగం ఉపాధ్యాయులు పిఆర్‌టియు అధ్యక్షుడు నారాయణ గౌడ్, శ్రీనివాస్, భాస్కర్, ఉదయ్ కుమార్, హనుమంతు ఉపాధ్యాయురాళ్లు అంతారం లలిత మున్సిపల్ కౌన్సిలర్( బిజెపి) శివ లీల, గంగమ్మ, స్వరూప గీత, ఉమా, చంద్రకళ, శశిరేఖ, పాఠశాల ఆయా బన్నమ్మ విద్యా భారతి స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను జయప్రదం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్‌రెడ్డి

బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 12): సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఈ నెల 13న బొంరాస్‌పేట్ మండలం చౌదర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించే మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్‌రెడ్డి అన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే ఆసక్తి కలిగిన యువకులు ప్రవేశ రుసుము రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. క్రీడాకారులు ఒకే గ్రామానికి చెందిన వారై ఉండాలని, ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఒక టీంలో ఆడిన ఆటగాళ్లు మరో టీంలో ఆడేందుకు అనుమతి ఉండదన్నారు. అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయం అన్నారు. కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనాలనుకునే ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.8వేలు, ద్వితీయ బహుమతి రూ.4వేలు అందించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించబడిందన్నారు. మరిన్ని వివరాలకు 7893308430, 9059639197, 9133518986 సెల్‌నెంబర్‌లకు సంప్రదించాలన్నారు.




★ ఈ నెల 14న తాలూకా స్థాయి వాలీబాల్ పోటీలు

సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఈ నెల 14న తాలూకా స్థాయిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను చౌదర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల న ఉంచి సాయంత్రం 6 గంటల వరకు మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయం అన్నారు. తమ జట్ల పేర్లను శనివారం సాయంత్రం 5 గంటల్లోపు నమోదు చేసుకోవాలన్నారు. ఒక టీంలో ఆడిన క్రీడాకారుడు మరో టీంలో ఆడేందుకు అనుమతి ఉండదన్నారు.

# స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద

## - కాచవాని సింగారం సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 12) :

దేశ సంస్కృతి సంప్రదాయాలతో పాటు కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ దేశాలకు చాటిన స్వామి వివేకానంద అందరికి స్ఫూర్తిదాయకుడు అని కాచవాని సింగారం సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం ముత్వెల్లిగూడలో విగ్రహ దాత బుడిగె ఐలేష్ కురుమ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత దేశం గర్వించదగిన గొప్ప వ్యక్తుల జీవితాలను స్మరించుకొని వారి ఆడుగు జాడలో నడుచుకోవాలని కోరారు. యువత స్వామి వివేకానందుని స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం నోట్ బుక్స్, పెనులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, బిల్ కలెక్టర్ శ్రీనివాస్, నాయకులు లక్ష్మారెడ్డి, జంగయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి, తదితరులు.




కీసర తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది పనితీరు నిర్లక్ష్యంకు నిదర్శనంగా మారింది. తహశీల్దార్, నాయబ్ తహశీల్దార్, ఆర్డీవోలు కీసర నుండి మారిన కనీసం రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది మార్చడం మర్చిపోయారా లేక వారిపై ప్రేమతో అలాగే ఉంచారా అనే సందేహం అక్కడికి వచ్చిన వారికి కలుగుతుంది. కొందరైతే సూచిక పాలకంపై వారే ఉన్నరేమో అని దరఖాస్తులు సైతం ఆ అధికారుల పేర్లపై రాస్తుండటం జరుగుతుంది. ఏదిఏమైనా ఎప్పటికైనా కీసర తహశీల్దార్ రెవెన్యూ అధికార బృందం దీనిపై బాధ్యతతో సమాచార హక్కు చట్టం శిలాఫలకంపై సరైన సమాచారం ఇవ్వాలని అక్కడికి వచ్చిన ప్రజలు కోరుతున్నారు....... కీసర, మేజర్ న్యూస్:

## నేటి నుండి 16వ తేది వరకు

# జిల్లాలో పత్తి కోనుగోల్లు బంద్

- 17 నుంచి యదావిధిగా పత్తి కోనుగోలు
- జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి12):నేటి నుండి 16వ తేది వరకు జిల్లాలోని అన్ని పత్తి మిల్లుల్లో పత్తి కోనుగోల్లు జరగవని జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి తెలిపారు.నేడు జిల్లాలోని పత్తి మిల్లుల నందు అధిక మొత్తంలో పత్తి వస్తున్నందున కోనుగోలు చేయుటకు కొన్ని సాంకేతిక సమస్యలు రావడంతో సిసిఐ వారి అభ్యర్ధన మేరకు పత్తి కోనుగోలు నిలిపివేయడం జరిగిందన్నారు.అదే విధంగా 14,15,16 తేదిల్లో సంక్రాంతి సెలవులు ఉన్నందున పత్తి కోనుగోల్లు ఉండవని ఆయన తెలిపారు.తిరిగి యదావిదిగా 17 వ తేది నుంచి సిసిఐ వారు పత్తి కోనుగోలు చేస్తారని తెలిపారు.కావున ఇట్టి విషయాన్ని రైతులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# పిఎం జన్‌మన్‌కు ఏర్పాట్లు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్



అధికారులతో ఏర్పాట్లు అడిగి తెలుసుకుంటున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్



సూచనలిస్తున్న అడిషనల్ కలెక్టర్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 12): భారత ప్రధాని నరేంద్రమోది ఈనెల 15న నిర్వహించనున్న దేశవ్యాప్తంగా వున్న ఆదివాసీలతో ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలోని గిరిజన బాలుర, సంక్షేమ వసతిగృహంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రధానమంత్రి ఆదివాసి మహా అభియాన్‌లో భాగంగా పి.ఎం జన్ మన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నేపథ్యంలో ఆదివాసీలు, గిరిజన వసతిగృహ విద్యార్థులను సమాయాత్తం గావించాలని మండల అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆమె సూచించారు. అదే విధంగా సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించే ఆదివాసీలతో ముఖాముఖి కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ తమిళసై హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. గిరిజన బాలుర సాంఘిక సంక్షేమ వసతిగృహంలో ఏర్పాట్లను పరిశీలించిన సమయంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ వెంట తహసీల్దార్ షేక్ ముంతాజ్ బేగమ్, ఎంపిడిఓ రామకృష్ణనాయక్, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, నాయకులు రామచంద్రయ్య,ఉద్యోగులు ఉన్నారు.

# నిందితులు అరెస్టు, 10 కిలోల గంజాయి స్వాధీనం



గంజాయిని తరలిస్తున్న యువకులు అరెస్టు, స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 12) : మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ హెచ్చరించారు. ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధి యంనంపేట్ చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వ్యాగన్ (టీఎస్ 07 ఎపిఆర్ 6515) కారు ఆపి సోద చేయగా 10 కిలోల గంజాయి లభించింది.

కారులోని వ్యక్తులను విచారించగా కరీంనగర్‌కు చెందిన ప్రణీత్(24), కాకినాడకు చెందిన సతీష్(25), మధుకుమార్(22), పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన శివరాం(28), హనుమకొండకు చెందిన హేమంత్(21)లు ఆంధ్రప్రదేష్‌లోని ఆరకు ప్రాంతం నుంచి గంజాయిని తీసుకొచ్చి నగరశివారు ప్రాంతాలలోని కళాశాలల విద్యార్థులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో తెలిపారు. నిందితులను అరెస్టు చేసి, గంజాయి, కారు, బైక్‌లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయిని రవాణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అరుణ్‌కుమార్ హెచ్చరించారు. గంజాయి రవాణ చేసిన విక్రయించిన తమన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ సీఐ మల్లయ్య, మల్కాజిగిరి టాస్క్‌ఫోర్స్ సీఐ భరత్‌భూషణ్, ఎస్ఐలు పురుషోత్తంరెడ్డి, దన్‌రాజ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు

- నెలకొన్న మహిళల సందడి
- పర్యవేక్షించిన డి.ఆర్.వో హరిప్రియ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి,12): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణం లో సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో, వివిధ శాఖలకు చెందిన మహిళా సిబ్బ ంది పాల్గొని, ముగ్గులు వేశారు. ఈ నెల 12 నుంచి వరుసగా మూడు రోజుల పాటు సంక్రాంతి సెలవులు ఉన్న నేపథ్యంలో ఒక రోజు ముందు ఈ ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఇందులో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో సంక్రాంతి సందడి నెలకొంది. జిల్లా డి.ఆర్.ఓ హరిప్రి య, ఏవో రామ్మోహన్, వివిధ శాఖల అధికారులు ముగ్గులను పరిశీలించారు. ముగ్గులు వేయటంలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి ఈ నెల 26న గణతంత్ర వేడుకల సందర్భంగా, బహుమతులు ప్రధానం చేయనున్నట్లు డి.ఆర్.వో హరిప్రియ, ఏ.వో రామ్మోహన్‌లు ప్రకటించారు.

# బండ్లగూడ కార్పోరేషన్‌లో అవిశ్వాస తీర్మానం రగడ

- మేయర్‌కు వ్యతిరేకంగా 16 మంది కార్పొరేటర్లు తీర్మానం
- కలెక్టర్‌ను కలిసి తీర్మాన పత్రం అందించిన కార్పొరేటర్లు



కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో అవిశ్వాస తీర్మానం రగడ మొదలైంది. కార్పోరేషన్‌లో మొత్తం 22 మంది కార్పొరేటర్లు ఉండగా 16 మంది కార్పొరేటర్లు అవిశ్వాసానికి మద్దతు తెలుపుతుండటం అందరినీ ముక్కున వేలేసుకునేలా చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ కార్పోరేషన్‌లలో లాగానే బీజేఎంసీలో కార్పొరేటర్లు అవిశ్వాసానికి మొగ్గు చూపారు. గతంలోనూ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌పై కార్పొరేటర్లు అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టిన దాఖలాలు ఉన్నాయి.

కానీ నాడు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కలుగజేసుకోవడంతో ఆ రగడ సద్దుమణిగింది. తాజాగా అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టడంతో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అవిశ్వాసాల తీర్మాణాల రగడకు ఆజ్యం పోసినట్లు అయ్యింది. అందులో భాగంగానే బీజేఎంసీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌పై 15 మంది కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ శశాంక్‌కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు. అవిశ్వాసం ప్రస్తావన రాగానే స్థానిక కార్పొరేటర్లు ఏ పార్టీలో ఉన్నారా అనే సందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు స్థానికులు ప్రజా ప్రతినిధుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్యే చొరవ చేసుకుంటారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. చూడాలి మరి అవిశ్వాస తీర్మాణం కథ ఎలా సుఖాంతమవుతుందో..

# మెడికల్ కళాశాల స్థలం పరిశీలన



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12): గత ప్రభుత్వం హయాంలో మంజూరైన మెడికల్ కళాశాల స్థలాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాల డాక్టర్ విమలా థామస్, గవర్నమెంట్ మెడికల్ కళాశాల టీం శుక్రవారం పరిశీలించారు. కందుకూరు మండల పరిధిలోని మీర్ ఖాన్ పేట్ సర్వే నంబర్ 121 లో 20 ఎకరాల స్థలంలో మెడికల్ కళాశాలను నిర్మించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక అధికారులతో డాక్టర్లు పరిశీలన చేయడం జరిగింది. తాత్కాలిక అద్దె భవనాలలో తరగతులు ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నామని ఈ విద్యా సంవత్సరం మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని మహేశ్వరం మెడికల్ కళాశాల ఇన్చార్జి డాక్టర్ జె. సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేజే కిషోర్ కుమార్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల నిజామాబాద్ హెచ్‌ఓడి కిషోర్ కుమార్ కందుకూరు తహసిల్దార్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ డైట్ కాలేజ్‌లో డీఈఈ సెట్‌లో చేరేందుకు 17వ తేది మరోసారి సర్టిఫికేట్ వెరిఫికేషన్

★ వికారాబాద్ డైట్ ప్రిన్సిపాల్ కె.రామచారి



వికారాబాద్,మేజర్ న్యూస్ (జనవరి12):ఉమ్మడి రంగారెడ్డి,మేడ్చల్, వికరాబాద్ జిల్లా లోని ప్రభుత్వ ,ప్రైవేటు కళాశాలలలొ డి.ఈ.ఈ.సెట్ 2023- 25 రెండు సంవత్సరముల కోర్సులో చేరాడనికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరు కాని వారికి మరోసారి 17-01- 2024 న డైట్ కాలేజీ వికారాబాద్ లో సర్టిఫికెట్స్ వెరిఫికేసన్ చేయబడునని, 18-01-2024 నుంచి 22-01-2024 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని , 25-01-2024 న సీట్లు కేటాయిస్తారని వికారాబాద్ డైట్ ప్రిన్సిపాల్ కె.రామచారి తెలిపారు.26-01-2024 నుంచి 29-01-2024 వరకు ఫీజు చెల్లించి, అలాట్మెంట్ లెటర్ తొ సీటు అలాట్ అయిన కళాశాలలో ఒరిజినల్ ధృవపత్రలను కళాశాలలొ సమర్పించి రిపోర్ట్ చేయాలని ఆయన తెలిపారు.

## సెరినిటీలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు



కీసర,మేజర్ న్యూస్:నాగారం సెరినిటీ పాఠశాల్లో సంక్రాంతి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం నాడు సెరినిటీ పాఠశాల విద్యార్థులు, మహిళలు వివిధ ఆకృతుల్లో రంగవల్లులు, మన తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబించేలా వేసి అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో పతంగులు ఎగురవేశారు. సెరినిటి మోడల్ హైస్కూల్ నాగారం, కరెస్పాండెంట్ శ్రీ నోముల జంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా స్వామి వివేకానంద జయంతి ని ఘనంగా సైతం వైభవంగా జరిగాయి. రంగవలుల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులను పాఠశాల ముఖ్యకార్యదర్శి నోముల వసంత అందజేయగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊరెళితే ఇవి మరవద్దు

సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకొనేందుకు పట్టణ, పల్లె వాసులు తమ తమ పల్లెలకు పయనమవుతున్నారు. ప్రతి ఏటా మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో నివసిస్తున్న ఇతర ప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున సొంతూళ్లకు వెళ్లి... పిల్లాపాపలతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ప్రతిఒక్కరూ ఎంతో ఉత్సాహం చూపుతుంటారు... సంక్రాంతి పండుగకు ఇప్పటికే పిల్లలందరికీ సెలవులు ఉండటంతో.. పండుగకు నాలుగు రోజుల ముందే ఇంటిబాట పడుతున్నారు జనం... ఈ క్రమంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లడంతో.. ఇదే అదునుగా భావించి దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉంటుంది. ఇంట్లో విలువైన వస్తువులు.. బంగారు ఆభరణాలు.. నగదు దొంగల పాలు కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రెడ్డి ప్రజలకు సూచిస్తున్నారు. ఊర్లకు వెళ్లే వారంతా ఖచ్చితంగా సమాచారమివ్వాలని దీంతో పెట్రోలింగ్ గస్తీని పెంచేందుకు ఉపయోగపడుతుందని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది సంక్రాంతికి జీరో క్రైమ్ రేట్ సాధించేందుకు మేడ్చల్ పోలీసులు రెడీ అవుతున్నారు.

- సంక్రాంతి నేపథ్యంలో పోలీసు శాఖ సూచన
- విలువైన వస్తువులు ఇంట్లో ఉంచొద్దు
- ఇంటి తాళాలు ఎవరికీ ఇవ్వొద్దు
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- తాళం వేసిన ఇళ్లకు ప్రత్యేక రక్షణ
- అన్ని ప్రాంతాల్లో గస్తీ పెంచేలా చర్యలు
- ఇండిపెండెంట్ ఇళ్లు, అపార్ట్మెంట్లపైనా దృష్టి
- పాత నేరస్తులు, అంతరాష్ట్ర దొంగల కదలికలపై డేగకన్ను
- జాగ్రత్తలు తీసుకోవాలి : సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12) : హైదరాబాద్ మహానగరానికి కూత వేటు దూరంలో ఉన్న మేడ్చల్ చుట్టుప్రక్కల ప్రాంతంలో ఎందరో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడినవారుంటారు. పండగకు తమ సొంతూళ్లకు వెళ్లి, కుటుంబాలతో కలిసి ఆయా పండుగలను సంతోషంగా జరుపుకొంటారు. సంక్రాంతికి మాత్రం పట్టణం మొత్తం ఖాళీ అయినట్లుగా పెద్దఎత్తున వెళ్తుంటారు. ఇదే అదునుగా భావించి దొంగలు తాళం వేసిన ఇళ్లల్లోరెచ్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఇలాంటి ఘటనలకు చెక్ పెట్టేందుకు పోలీసులు రెడీ అయ్యారు. ఇందుకు ప్రజలకు కొన్ని సూచనలు, జాగ్రత్తలు పాటిస్తే సేఫ్ అంటున్నారు.



**సమాచారం పోలీసు స్టేషన్లో ఇవ్వండి...:** సంక్రాంతికి ఊరు వెళ్తున్న వారంతా ఖచ్చితంగా పలు సూచనలు పాటించాలని పోలీసులు కోరుతున్నారు. ఎన్ని రోజుల పాటు ఊరు వెళ్తారనే విషయాన్ని సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్లో చెప్పాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రెడ్డి సూచించారు. ఎన్ని రోజుల పాటు ఊరెళ్తున్నారు.? అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ తో కూడిన వివరాలను స్థానిక పోలీసు స్టేషన్లో అందించాలన్నారు. లేదా స్థానికంగా గస్తీ నిర్వహించే బ్లూ కోర్టు పోలీసులకు లేదా పెట్రోలింగ్ చేపట్టే పోలీసులకు వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఇంటి తాళాలు పని మనుషులకు, ఇంటి చుట్టు పక్కల వారికి ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని, వాటిని వారి వెంటే తీసుకెళ్లాలని చెప్తున్నారు. ఇంటి చుట్టూ అన్ని ప్రాంతాలు కవరయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూనిర్లక్ష్యంగా ఉండకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తాళం వేసిన ఇళ్లకు రక్షణ కల్పించేందుకు ఖచ్చితంగా పలు సూచనలు పాటించాలని మేడ్చల్ పోలీసులు కోరుతున్నారు.

**విలువైన వస్తువులు ఇంట్లో ఉంచొద్దు :** ఊరెళ్లే వారంతా తమ ఇంట్లో ఉన్న విలువైన వస్తువుల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. బంగారు ఆభరణాలతో పాటు, డైమండ్, సిల్వర వస్తువులను ఒక వేళ తమ వెంట తీసుకెళ్లకపోతే... స్థానిక బ్యాంకులో డిపాజిట్ చేయడమే కాకుండా బంగారు ఆభరణాలను లాకర్లో భద్రపర్చుకోవాలని సూచిస్తున్నారు. ఒకవేళ అలా చేయకపోతే అట్టి సమాచారాన్ని ఖచ్చితంగా స్థానిక పోలీసు స్టేషన్లో ఇవ్వాలని కోరుతున్నారు. లేదంటే సీసీ కెమెరాలు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులను ఏర్పర్చుకుంటే మరీ మంచిది.

**నిరంతర గస్తీ..:** తాళం వేసిన ఇళ్లకు పోలీసులు షిఫ్టుల వారీగా బందోబస్తును కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి, పగలు, ఉదయం ఇలా మూడు షిఫ్టుల వారీగా తాళం వేసిన ఇళ్లపై నిఘా పెట్టారు. వారం రోజుల పాటు కాలనీలు, బస్తీలకు ఎవరైనా కొత్త వారు వస్తున్నారా.? అనుమానితులు సంచరిస్తున్నారా.? అనే కోణంలో గస్తీని ముమ్మరం చేశారు. రాత్రి సమయంలో విధులు నిర్వర్తించే, పోలీసులు రాత్రి 10 నుంచి ఉదయం 4 గంటల వరకు వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. వాహనంలో ప్రయాణించే వారితో పాటు, వాహనం నడుపుతున్న డ్రైవరు పూర్తి వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. వారం రోజుల పాటు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు ఉన్నతాధికారులు అనునిత్యం పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా సూచనలు జారీ చేస్తున్నారు.

**పాత నేరస్థులపై ఫోకస్..:** పండుగ సందర్భంగా దొంగలు రెచ్చిపోకుండా ఉండేందుకు, పోలీసులు కొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. తమ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తుల ఇంటికి వెళ్లి వారి వివరాలు తెలుసుకుంటున్నారు. వారంతా ప్రస్తుతం ఏం చేస్తున్నారు ? ఎక్కడ ఉంటున్నారు ? జైల్లో ఉన్నారా ? బయట ఉన్నారా ? వారి కదలికలు ఎలా ఉన్నాయనే అంశాలపై దృష్టిసారించారు. ఇందులో భాగంగా క్రైమ్ రికార్డుల ఆధారంగా ఇప్పటివరకు దొంగతనాలకు పాల్పడ్డ వారిని పోలీసు స్టేషన్కు పిలిపించి హెచ్చరించడంతో పాటు, బైండోవర్లు చేయడం, వారిపై సస్పెక్ట్ షీట్లు తెరుస్తున్నారు. ప్రతి రెండు లేదా మూడు రోజులకొకసారి స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి సంతకాలు పెట్టాలని హెచ్చరిస్తున్నారు.

**జాగ్రత్తలు తీసుకోవాలి**
**: సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రెడ్డి**

సంక్రాంతి పండుగకు ఇళ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదయం సమయంలో పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, హారెక్మాల్ వస్తువులను విక్రయించే వారిపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకోవాలి. ఖరీదైన వస్తువులు జాగ్రత్తగా బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని ఇంటికి వచ్చేలా ప్రణాళిక రూపొందించుకుని వెళ్లాలన్నారు. ఎలాంటి అనుమానితులు కనిపించిన 9490617225, 7989410884, 100 నంబర్లకు సమాచారం ఇవ్వాలి.

## హజ్రత్ ఖ్వాజ మొయినుద్దీన్ చిస్తీ ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



కొడంగల్‌రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12): అజ్మీర్‌లో హజ్రత్ ఖ్వాజ మొయినుద్దీన్ చిస్తీ ఉర్సు సందర్భంగా శుక్రవారం కొడంగల్ పట్టణంలోని మక్కా మస్జీద్‌లో మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 812వ ఉర్సె షరీఫ్ సందర్భంగా స్థానిక మాజీ ఉప సర్పంచ్, మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలతో చాదర్ షరీఫ్‌ను అజ్మీర్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ ఎండీ.అబ్దుల్ కరీం, అబ్దుల్ ఖయ్యూం, ఖాలీద్, సయ్యద్‌ఖైరత్‌అలీ ఖాద్రీ, సయ్యద్ ఇసాక్ పాష, ఎండీ.షబ్బీర్‌అలీ, ఎండీ. అబ్దుల్ రహెమాన్, ఎండీ.బాబు ఖురేషి, అబ్దుల్ ఖదీర్, ఎండీ.హబీబ్, ఎండీ. అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## మా శారదా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత హోమియో మందులు పంపిణీ



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 12)ః స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని మా శారద హాస్పిటల్ ఆధ్వర్యంలో చలికాలంలో సహజంగా వచ్చే గవదబిళ్ళలు, గొంతు నొప్పి, జ్వరం, దగ్గు,జలుబు, కండరాల నొప్పి, ఆకలి మందగించడం వంటి లక్షణాలకు ఉచిత హోమియో మందు పంపిణీ కార్యక్రమము మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హోమియో మందు ప్రివెంటివ్ ఇమ్యూనిటీ బూస్టర్ లాగా పనిచేస్తుందన్నారు. ఈ మందుని వీలైనంత ఎక్కువమందికి ఉచితంగా అందజేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో డా. రాజశేఖర్, బీజేపి జిల్లా అధ్యక్షులు సధానంద్ రెడ్డి, పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడి స్ఫూర్తి కొనసాగించాలి

**★ ఎస్ఐ విఠల్ రెడ్డి**



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 12)ః నా దేశం-నా భవిష్యత్తు అని పిలుపునిచ్చిన వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎస్ఐ విఠల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్వామి వివేకానంద జయంతి పురస్కరించు కొని టేకుల పల్లి గ్రామం బస్టాండు చౌరస్తాలో వివేనందుని విగ్రహానికి మోమిన్ పెట సొసైటీ చైర్మన్ బి విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీటీసీ డి.శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ రెయిస్ యువజన సంఘం సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతీయ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనుల్లో వివేకానంద అగ్రగణ్యుడని కొనియాడారు. ఎస్ ఐ విఠల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ బి విష్ణువర్ధన్ మాట్లాడుతూ... స్వామివివేకానంద బోధనలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు. యువత స్వామి వివేకా నందను స్ఫూరిగా తీసుకుని ముందుకు సాగాలని ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాయిస్, యువాజన సంఘాల సభ్యులు నీలి నగేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, మల్లేశం, వెంకట్ రెడ్డి, మన్నే రవీందర్, అడివయ్యా, బల్ రాజ్, రమేష్, పాండు, శ్రీశైలం, సురేందర్రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, శివారెడ్డి, గోవర్ధన్, రవీందర్, దిలీప్ కుమార్ మల్లరెడ్డి, శివకుమార్, బుచన్న, జగదీశ్వర్, బుచి రెడ్డి, విఠల్, వేణుగోపాల్ రెడ్డి, వీరేశం, పర్వరం, అచ్చుత్, శ్రీనివాస్, నీరడి రమేష్,మాధవ్ రెడ్డి, మల్లేశం లడ్డు. బిక్షపతి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వివేకానందుడి స్ఫూర్తి కొనసాగించాలి

- అగ్గనూర్ సర్పంచ్ భీమప్పలక్ష్మి
- నారాయణపూర్‌లో ఘనంగా వివేకానందుడి జయంతి వేడుకలు



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 12)ః యాలాల మండలం: పరిధిలో శుక్రవారం యాలాల లక్ష్మీనారాయణపూర్, ఎన్కేపల్లి,గ్రామంలో ఘన వివేకానందుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నా దేశం నా భవిష్యత్తు అని పిలుపునిచ్చిన వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో వివేనందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యాలాల పిఏసిఎస్ సురేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారతీయ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనుల్లో వివేకానంద అగ్రగణ్యుడని కొనియాడారు. స్వామివివేకానంద బోధనలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు.యువత స్వామి వివేకానందను స్ఫూరిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమప్ప అగ్గనూర్ స్వామి వివేకానంద సంఘం అధ్యక్షులు యుగంగాధర్, చెన్నారం మాజీ సర్పంచ్ శివకుమార్ జుంటుపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు,శ్రీశైలం, శంకర్ రెడ్డి, విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు మాజీ అధ్యక్షులు అయ్యగాల భీమప్ప,యాలాల మండల కేంద్రంలో కో ఆప్షన్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తదితరులు వివేకానంద యువజన సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# యువత చెడు అలవాట్లతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

**-మధ్యపానానికి, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి -కుర్మిద్ద వార్డు సభ్యులు బందే రాజేందర్ రెడ్డి -క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి -కుర్మిద్ద సర్పంచ్ బందె రాజశేఖర్ రెడ్డి -యువకులంతా కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృఎద్ధి చెందుతాయి -ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలి -కుర్మిద్ద క్రికెట్ సీనియర్ నాయకులు మురుకుంట్ల అరవింద్ శర్మ -కుర్మిద్ద గ్రామంలో కేపీఎల్ -5 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**



యాచారం మేజర్ న్యూస్ (జనవరి 12 ) : యువత చెడు అలవాట్లకు పోయి తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని కుర్మిద్ద వార్డు సభ్యులు బందే రాజేందర్ రెడ్డి అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. యువత కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృఎద్ధి చెందుతాయని అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో నిర్వహించిన కేపీఎల్ – 5 క్రికెట్ పోటీలను గ్రామ వార్డు సభ్యులు బందే రాజేందర్ రెడ్డి, సర్పంచ్ బందె రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మురుకుంట్ల అరవింద్ శర్మ, జోసెఫ్, ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని యువతకు సూచించారు. యువతకు చదువులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు. ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల యువతలోని నైపుణ్యాలను బయటకు తీయవచ్చని తెలిపారు. గెలుపోటములు ఆటలో సహజం అన్నారు. ఎప్పుడు కూడా ఆటల,పోటీలలో ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలని యువతకు సూచించారు. యువత అన్ని రంగాల్లో అభివృఎద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. యువకులంతా కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృఎద్ధి చెందుతాయని అన్నారు. ఆటల,పోటీలు యువత మధ్య స్నేహ,సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు. వివిధ జట్ల మధ్య ఐక్యత పెరిగి స్నేహం మరింత బలపడుతుందని అన్నారు. యువత క్రీడలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతో పాటు తెలివి,తేటలు పెరుగుతాయన్నారు. జీవితంలో చదువు ఎంత ప్రాముఖ్యమో, క్రీడలు కూడా అంతే ప్రాముఖ్యం అన్నారు. క్రీడలతో యువత క్రమశిక్షణతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాల వైపు పోకుండా ఇలాంటి క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఎప్పటికప్పుడు క్రీడల పట్ల శ్రద్ధ చూపడం వల్ల అనేక రుగ్మతల వల్ల నుంచి బయట పడే అవకాశం లభిస్తుందన్నారు. ఈ మధ్యన యువత చెడు అలవాట్లకు, మద్యానికి, డ్రగ్స్ కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఆ చెడు అలవాట్ల వైపు పోకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని కోరారు. గ్రామంలోని యువతను అన్ని విధాలా ప్రోత్సహిస్తానని చెప్పారు.క్రీడాకారులకు, యువతకు తమ వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం క్రికెట్ పోటీల ఆర్గనైజర్స్, సీనియర్ నాయకులు బందే రాజేందర్ రెడ్డిని, సర్పంచ్ రాజశేఖర్ రెడ్డిని, అరవింద్ శర్మ, చందు భాస్కర్ రెడ్డి, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో కొంతమంది సీనియర్ క్రికెట్ ప్లేయర్స్ చనిపోయినందున 2 నిమిషాలు క్రీడాకారులు వారికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పంది శ్రీను, డీజె నాని, సురేష్, అరవింద్, శ్యామ్, గోపలి మహేందర్, ఎడ్ల నవీన్, సీనియర్ నాయకులు పాండు, చందు భాస్కర్ రెడ్డి, శ్రీరాములు, అంజి, ప్రవీణ్, ప్రకాష్, జాన్, జయప్రకాష్, ముజీబ్, మహేష్, గోరటి కుమార్, అశోక్, గోపలి బలరాం, యాదగిరి, కోటి, పరమేష్, క్రీడాకారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో కాలి మృతి చెందిన మహిళ కేసును ఛేదించిన పోలీసులు

మొయినాబాద్ మేజర్ న్యూస్ : గత నాలుగు రోజుల క్రితం మంటల్లో కాలుతున్న మహిళ మృఎతదేహం లభ్యమైన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకున్న విషయం తెలిసిందే మొదట మహిళను హత్య చేసి ఉంటారని అనుమానించిన పోలీసులు ఎట్టకేలకు ఆత్మహత్యగా నిర్ధారించారు శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీసు అధికారులు ఆరు టీమ్లను రంగంలోకి దించి దర్యాప్తు మొదలుపెట్టారు నాలుగు రోజుల క్రితం సిసి పోటీజీ సెల్ నెంబర్ ఆధారంగా ఆమె హత్య కాదు ఆత్మహత్య చేస్తుందని తేల్చారు మృఎతురాలు నగరంలోని మల్లెపల్లికి చెందిన యువతిగా గుర్తించారు కలిసి చదువుకుంటున్న స్నేహితురాలితో ఏర్పడిన ప్రేమ బంధం దూరమవుతుందన్న మనస్థాపనతోనే పెట్రోల్ పోసుకొని ఈ నిప్పు అంటించుకుందని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు ఈ కేసుకు సంబంధించిన వివరాలు పోలీసులు పత్రిక ప్రకటన ద్వారా విడుదల చేశారు పోలీసుల వివరాల ప్రకారం ఈ నెల 8న మోయినాబాద్ మండల పరిధిలోని బాకారం శివారులో డ్రీమ్ వ్యాల్యూ వెళ్లే రోడ్డు పక్కన కాలుతున్న మహిళా మృఎతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు దాంతో పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పారు అప్పటికే ఆమె మృఎతి చెందింది క్లూస్ టీం డాస్ క్వార్డును రప్పించి ఆధారాలు సేకరించారు అయితే మొదట్లో పోలీసులు ఎక్కడో హత్య చేసి ఇక్కడికి తెచ్చి పెట్రోల్ పోసి కాచి చంపినట్లుగా అనుమానించారు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు ఘటన జరిగిన రోజున్నే రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ ర్ష్మి పెరమాల్ చేవెళ్ల ఏసిపి ప్రశాంత్ రెడ్డి మొయినాబాద్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని పరిసరాల్లో ఉన్న సిసి పోటీలను పరిశీలించారు ఘటన జరిగిన ప్రదేశంకు కొంత దూరంలో ఉన్న రైతులతో మాట్లాడారు కానీ ఆ రోజు ఎలాంటి క్లూస్ దొరకలేదు రాజేంద్రనగర్ సిసిఎస్ పోలీసులు మొయినాబాద్ శివరాంపల్లి మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ల నుంచి మొత్తం ఆరు బృఎందాలుగా ఏర్పడి దర్యాప్తు ముమ్మరం చేశారు అయితే ఎనిమిదవ తేదీ మధ్యాహ్నం టిఎస్ 13 యు సి 1565 నంబర్ గల ఆటో ఎంకపల్లి నుంచి బాకారం వైపు వెళ్లి తిరిగి వచ్చినట్లు సోలార్ విల్లాస్ వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో పోలీసులు గుర్తించారు అదే ఆటో అదే రోజు మధ్యాహ్నం 1.43 గంటలకు డ్రీమ్ వ్యాల్యూ రిసార్ట్స్ గేట్ ముందు నుంచి యూటర్న్ తీసుకొని వెళ్ళినట్లు సిసి పోటీజీలో గుర్తించారు ఆటో నెంబర్ ఆధారంగా పోలీసులు మెహిదీపట్నం లో ఆటో డ్రైవర్ సయ్యద్ వాసిన్ను అదుపులోకి తీసుకొని విచారించారు నగరంలోని మల్లెపల్లి కి చెందిన తహసిన్ బేగం (22) 8వ తేదీ ఉదయం 11:30 నిమిషాలకు మల్లేపల్లిలో సయ్యద్ వాసిన ఆటోను 1100 కు మొయినాబాద్ లోని డ్రీమ్ వ్యాల్యూ రిసార్ట్స్ వద్దకు వెళ్లాలని మాట్లాడుకుంది ఆటో ఎక్కి మురాద్ నగర్ లోని తన స్నేహితురాలు ఇంటికి వెళ్లింది మధ్యాహ్నం 12 గంటల పది నిమిషాలకు మరో స్నేహితురాలు ఇంటికి వెళ్లి 15 నిమిషాల తర్వాత తిరిగి వచ్చింది అయితే స్నేహితురాలి గదిలో ముందే తెచ్చిపెట్టిన ఐదు లీటర్ పెట్రోల్ డబ్బాను బ్యాగులో పెట్టుకొని పెట్టుకొని ఆటో ఎక్కింది మధ్యాహ్నం1.43 నిమిషాలకు మొయినాబాద్ మండల పరిధి లోని బాకారం రెవెన్యూ లో ఉన్న డ్రీమ్ వ్యాల్యూ రిసార్ట్స్ గేటు వద్దకు ఆటో రాగానే మళ్లీ యూటర్న్ తీసుకోవాలని చెప్పి కొద్ది దూరం వెళ్ళగానే ఆటో దిగి డ్రైవర్ కు డబ్బులు ఇచ్చి పంపించింది మధ్యాహ్నం 1.53 నిమిషాలకు తన స్నేహితురాలైన రాహిల్ కు ఫోన్ చేసి మాట్లాడింది ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది అయిదు లీటర్ల డబ్బాలో తీసుకున్న పెట్రోల్ ను ఒంటిపై పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్య చేసుకుంది స్నేహితురాలు దూరమవుతుందా అనే మనస్థాపంతో మృఎతురాలు తహసిన్ బేగం మైదిపట్నంలోని మదీనా డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసింది డిగ్రీ చదువుతున్న సమయంలో స్నేహితురాలు రాహిల్ తో సానిహిత్యం ఏర్పడింది ఇద్దరి మధ్య అది ప్రేమగా మారింది ఈ విషయం ఇంట్లో తెలియడంతో ఇరు కుటుంబాల వారు ఇద్దరినీ మందలించి దూరం చేశారు దీంతో ఆరు నెలల క్రితమే తహసిన్ బేగం బ్లేడుతో కోసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది అయితే ఇటీవల రాహేల్ కు పెళ్లి సంబంధం చూస్తున్నారని తెలిసింది దీంతో తహసిన్ బేగం తీవ్ర మనస్థాపానికి గురైంది ఆత్మహత్య చేసుకోవడానికి ఒక రోజు ముందే పెట్రోల్ తీసుకుని తన స్నేహితురాలు గదిలో పెట్టింది పెట్రోలు ఎందుకు తీసుకున్నామని స్నేహితురాలు అడిగితే పెట్రోల్ బంకులో బంధు చేస్తున్నారని బండిలో పోసుకునేందుకు ముందు జాగ్రత్తగా తీసుకోవాలని తీసుకున్నానని చెప్పి నమ్మించింది ఘటనా స్థలంలో దొరికిన కాలిన ఫోను స్వాధీనం చేసుకున్నా పోలీసులు సెల్ఫోన్ నెంబర్ ఆధారంగా చివరి కాల్ రాహిల్ తో మాట్లాడినట్టు గుర్తించి ఆమెను విచారించగా ఈ విషయాలన్నీ బయటకు వచ్చాయి ఈ కేసులో తీవ్రంగా శ్రమించి చేదించిన పోలీసు అధికారులు సిబ్బందిని రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ ర్ష్మి పెరమాల్ చేవెళ్ల ఏసిపి ప్రశాంత్ రెడ్డిలు అభినందించారు

# నేటి యువత వివేకానంద స్వామి ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నేటి యువత వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా చంపాపేట డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ లో స్వామి వివేకానంద విగ్రహనికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృఎతము చెయ్యడమే కాకుండా అమెరికా,ఇంగ్లాండులలో యోగ,వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా,వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి ఆయన అన్నారు .భారతదేశాన్ని ప్రేమించి,భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పోందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద . అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం వారికి బ్రహ్మరథం పట్టింది.ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. అక్కడే షికాగోలోను,అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు.

# భారతదేశ జాగృతికి విశిష్ట కృషి చేసిన యోగి స్వామి వివేకానంద

-ప్రముఖ వక్త భాస్కరయోగి -తన హాస్యంతో విద్యార్థుల్లో జోష్ నింపిన రచ్చరవి

-పాటలతో విద్యార్థులను మంత్రముగ్దులను చేసిన గాయకుడు రవివర్మ



చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 12) ఃభారతదేశ జాగృతికి విశిష్ట కృషి చేసిన యోగి స్వామి వివేకానంద అని ప్రముఖ వక్త భాస్కర యోగి అన్నారు. స్వామి వివేకానంద 162వ జయంతి, కళాశాల వార్షికోత్సవం వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్రెడ్డి ఆధ్వర్యంలో సీహెచ్ఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ వక్త భాస్కరయోగి, సినీ నాయకులు రవివర్మ, జబర్ధస్త్ హాస్య నటుడు రచ్చ రవిలు పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రముఖవక్త భాస్కరయోగి మాట్లాడుతూ.... భారతదేశం ఆధ్యాత్మిక వక్త, దేశ భక్తుడు, మాటలతో మంత్రముగ్దులను చేయగలిగే గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. భారతదేశ ఔన్నత్యం, తత్త్వచింతన, ఆధ్యాత్మిక విలువలు, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు స్వామి వివేకానందుడని వివరించారు. కోట్లాది మంది యువత ఆయనను ఆదర్శంగా భావిస్తున్నారన్నారు. యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని, యువతే దేశానికి వెన్నెముక అని తెలిపారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహం, సహాయంతో ఇతరులకు సహాయపడే గుణాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం సినీ గాయకులు రవివర్మ తన పాటలతో అందరిని అలరించారు. అదేవిధంగా జబర్ధస్త్ హస్య నటుడు తన హాస్యంతో విద్యార్థుల్లో జోష్ నింపారు. అనంతరం ప్రైవేట్ సాంగ్ డమరుక శైలిక వర్ణం ఆ పాట టీజర్ను ఆవిష్కరించారు. ఈకార్య క్రమంలో ప్రిన్సిపాల్ సి.జైపాల్రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కళాశాల కోశాధికారి ప్రభాకర్రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఏటీఎం దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**▸▸ మహా రాష్ట్రకు చెందిన వ్యక్తిగా గుర్తింపు ▸▸ సీసీటీవీ ఆధారంగా నిందితున్ని పట్టుకొని రిమాండ్ కు తరలించిన పహాడి షరీఫ్ పోలీసులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి12):ఏటీఎం దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పహాడీ షరీఫ్ పోలీసులు.వివరాల ప్రకారం.మహారాష్ట్ర కు చెందిన 22 సంవత్సరాల మొహమ్మద్ అబ్దుల్ మోమిన్ ఖాన్. జీవనోపాధి కోసం హైదరాబాద్ కు వచ్చి జల్ పల్లి ఘోష్ కంపెనీలో కూలిగా పనిచేస్తున్నాడు. తన పని నుండి తగినంత ఆదాయం లేకపోవడంతో అతను ఏటీఎం చోరీకి పాల్పడ్డాడు. 11వ తారీకు తెల్లవారుజామున రెండు గంటల సమయంలో నిందితుడు తుక్కుగూడ హెచ్ డిఎఫ్ సి ఏటీఎం వద్దకు వచ్చి ఫైర్ సేఫ్టీ గ్యాస్ తో మెషిన్ తలుపులు పగలగొట్టాడు.కానీ లోపల తలుపులు తెరవకపోవడంతో నిందితుడు అక్కడనుండి పరారయ్యాడు. పహాడీ షరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసి సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి అతడిని అదుపులోకి తీసుకొని జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించారు.

## బీజేవైఎం భాస్కర్గిరి ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద్ జయంతి ర్యాలీ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీజేవైఎం భాస్కర్గిరి ఆధ్వర్యంలో వివేకానంద 161 జయంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫలమండి శివాజీ చౌక్ నుండి లాలాపేట్ వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఎన్. రామచంద్రరావు, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, రవి ప్రసాద్ గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మార్గ నిర్దేశకుడు స్వామి

## శుభ ప్రద పటేల్ వెల్లడి



వేడుకల్లో పాల్గొన్న శుభ ప్రద పటేల్

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 12): తాండూరు పట్టణములో శుక్రవారం నాడు జరిగిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రాష్ట బీసీ కమిషన్ మెంబర్ ఎన్. శుభ ప్రద పటేల్ పాల్గొన్నారు. పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పటేల్ మాట్లాడుతూ... యువతకు మార్గ నిర్దేశకుడు పటేల్ అని అన్నారు. చిన్న వయసులోనే ప్రపంచానికి దేశానికి గొప్ప మార్గదర్శనం చేసిన గొప్ప మేధావి అని అన్నారు. యువత చేతుల్లోనే దేశ భవిష్య త్తు ఉన్నదని. నేటి యువత పక్కదరి చెడు అలవాట్లకు బానిస కవొద్దు అని అన్నా రు. యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నర్సింహులు, ఉపాద్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీదర్ రెడ్డి, వివేక సేవ సమితి అధ్యక్షుడు వీర బద్రప్ప, ట్రస్ట్ మెంబెర్స్ శ్రీశైలం, బాను, హరీష్, నరేష్, గణేష్, వంశీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద స్వామి జయంతి ఉత్సవాలు



మరికల్ గ్రామంలో...

చౌడాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 12): చౌడాపూర్ మండల కేంద్రంతో పాటు మరికల్,కొత్తపల్లి తదితర గ్రామాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడాపూర్,మరికల్ గ్రామాలలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... స్వామి వివేకానంద చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మనదేశంలో యువత ఎక్కువగా ఉందని కానీ ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయని అందుకు యువత స్వయం ఉపాధి ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సంక్రాంతి ముగ్గుల సందడి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 12) : సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన సెంట్ మేరీస్ స్కూల్ ఆవరణలో ఆడపిల్లల ముగ్గుల సందడి శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిది, లోని దేవర యాంజాల్ సెంట్ మేరీస్ స్కూల్లో సంక్రాత్రి పండుగ సందర్భంగా విద్యార్థులు చేత ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ నీరజ మైకెల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుల అంత్యక్రియలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 12): మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో కుంతేని కమలమ్మ గురువారం మృతి చెందారు. పంచలింగాల్ గ్రామంలో చాకలి శామలమ్మ అనారోగ్యంతో బాధపడుతు గురువారం రాత్రి మృతి చెందారు. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి శుక్రవారం వారి అంత్యక్రియలకు ఒక్కొక్కరికి రూ.5 వేలు ౹ల చొప్పున 10 వేల రూపాయలు పంపించారు.. పట్లూర్ లో ఎంపీటీసీ స్వప్న సురేష్ గారు గ్రామస్తులతో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు. పంచలింగాల్ లో సొసైటీ చైర్మన్ సనగారి ప్రవీణ్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి మృతురాలి ఇంటకి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగులయ్య, రమేశ్, రాజు, పాండు, శేఖర్, రవీందర్ బాబు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## వికాస్ జూనియర్ కళాశాల అద్వర్యంలో

# ఘనంగా వివేకానంద జయంతి



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 12):
స్వామీ వివేకానంద జయంతి సంధర్భంగా వికాస్ జూనియర్ కళాశాల అద్వర్యంలో వికారాబాద్ ఎంపీడిఒ కార్యాలయ ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ వివేకానందుని జీవితాన్ని, భావాలను అనుసరిస్తే జీవిత లక్ష్యాలను సునాయాసంగా సాదించగలమన్నారు. ఆయన అడుగు జాడలలో పయనించి ఉన్నత స్థితికి చేరాలన్నారు. లక్ష్య సాధనలో వెనుతిరుగని వారే గమ్యాన్ని చేరుకోగలరన్నారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి వికారాబాద్ అధ్యక్షులు మాదవరెడ్డి,జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి హన్మంతరావు, కళాశాల అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి, రాంచందర్, కృష్ణ, రాములు, రమేశ్, శివనాయక్, చిన్నికృష్ణ, కలావతీ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండల పారీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 12): దోమ మండల పరిధిలో ని దాదాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎన్ రోలర్ ఇలియాస్ జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలోరమేష్ గౌడ్, దాదాపూర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందనూర్‌లో గ్రామ దేవత ఊరడమ్మకు బోనాలు



ఊరడమ్మ దేవతకు బోనాలు తీసుకువెళ్తున్న మహిళలు

కొడంగల్‌రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12):
గ్రామ దేవత ఊరడమ్మకు మహి ళలు బోనాలతో నైవేధ్యాలు సమర్పించారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని ఇందనూర్ గ్రామంలో మహిళలు బోనాలతో వీధుల్లో ఊరేగింపు నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలతో నైవేధ్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలను చల్లంగా చూడాలని, పాడి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హిందూ యోగి స్వామి వివేకానంద

- ఆయన చూపిన బాటలో నడుద్దాం
- జయంతి వేడుకల్లో యువత



కోటిపల్లి మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన యువత

కోటపల్లి మేజర్ న్యూస్ (జనవరి 12): హిందూ యోగి స్వామి వివేకనంద చూపిన బాటలో యువత నడవాలని వివేకానంద యూత్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. స్వామి వివేకానంద 161 జయంతి వేడుకల్లో భాగంగా శుక్రవారం కోటపల్లి మండల కేంద్రంలో ని స్వామి వివేకానంద విగ్రహానికి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ... భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండాఅమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసములు, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి స్వామి వివేకానంద కె దక్కిందన్నారు. స్వామి వివేకానంద పిన్నవయసులోనే గురువు కోరిక మేరకుఅమెరికాకువెళ్ళి అక్కడహిందూ మతప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేసి, భారతదేశ ఔన్నత్యాన్ని చాటాడు. ఆయన చూపిన సన్మార్గంలో యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పతంగే పాండు, చిత్ర శేఖర్, శివకుమార్, వెంకటేష్, టి రాజు, సదానందం, యాదగిరి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



ఇందోల్‌లో వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసిన యువకులు.

# ఆయిల్‌పామ్ సాగును చేపట్టి రైతులంతా లబ్ధిపొందాలి

**– కొల్కులపల్లి ఎంపిటిసి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 12): రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖల ఆధ్వర్యంలో అందిస్తున్న రాయితీలు, పధకాలను రైతులంతా సద్వినీయోగం చేసుకోవాలని ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి కోరారు. తక్కువ పెట్టుబడితో చేపట్టే ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎక్కుల లాభాలు గడించేందుకు అవకాశమున్నట్లు ఉద్యానవన, వ్యవసాయశాఖల అధికారులు పేర్కొంటున్న నేపధ్యంలో రైతులంతా ఆయిల్ ఫామ్ సాగును చేపట్టి లబ్ధిపొందాలని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి రైతువేదికలో శుక్రవారం ఉద్యానవనశాఖ ఇబ్రహీంపట్నం డివిజనల్ అధికారిణి కనకలక్ష్మి, కొల్కులపల్లి ఏఇఓ నవ్యల ఆధ్వ ర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్, ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలిల్‌ఫామ్ సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలను ఉద్యానవనశాఖ అధికారిణి కనకలక్ష్మి వివరిస్తూ ఫామ్ ఆయిల్ పంటను ఎక్కువమొత్తంలో రైతులు సాగుచేసేందుకు 90శాతం రాయితీనిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటను సాగే లక్ష్యంగా కార్యచరణతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. మాడ్గుల మండలంలో సుమారు 1500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుచేసేలా ప్రణాళికను రూపొందించడం జరిగిందని కనకలక్ష్మి వివరించారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా 200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ చేసేందుకు ముందుకు వచ్చిన రైతులను గుర్తించడం జరిగిందని , ఫామ్ ఆయిల్‌తోటల అభివృద్ధిలో భాగంగా సంబంధిత రైతులకు 90శాతం రాయితీతో మొక్కలు, 80శాతం రాయితీతో డ్రిప్ వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా డ్రిప్ వసతికి సంబధించి ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితి, 5 ఎకరాల లోపు రైతులకు డ్రిప్‌కు 90శాతం రాయితీ, 5 ఎకరాలకు పైబడిన వారికి 80శాతం రాయితీతో డ్రిప్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని కనకలక్ష్మి వివరించారు. అదే విధంగా పంట పెట్టిన తరువాత నిర్వాహణ కొరకు ఎకరాకు 4200 రూపాయల చొప్పున 4 సంవత్సరాలకు 16వేల 800 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎంపిటిసి సభ్యులు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులంతా 90 శాతం, 80 శాతం రాయితీతో కూడిన మొక్కలు, డ్రిప్ వసతి వంటి బహుళప్రయోజనాలతో కూడిన ఆయిల్‌ఫామ్ సాగును చేపట్టి లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగిల్ల మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ విక్రమ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్కులపల్లిలో ఘనంగా అయోధ్య రాముడి అక్షింతల వితరణ

**★స్థానిక నాయకులు,భక్తులతో కలిసి ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేసిన గ్రామసర్పంచ్ అనురాధరెడ్డి**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 12): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో శుక్రవారం రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ద్వారా అందిన అయోధ్య రామమందిర అక్షింతలను గ్రామసర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక రామలింగేశ్వర ఆలయంలో స్వామివారి అక్షింతలకు సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధులగుండా ఊరేగింపు నిర్వహించి ప్రజలకు పంపిణీ గావించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధకిషన్‌రెడ్డి మాట్లాడుతూ కొల్కులపల్లి గ్రామస్థులందరికి అయోధ్య రాముడి అక్షింతలను పంపిన రామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.సమాజంలో శాంతికి దోహదం చేసే దైవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు తోడ్పాటునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పంజుగుల వెంకన్నగౌడ్, మట్ట యాదయ్యగౌడ్, మసున అశోక్‌నేత, సురిగి శేఖర్, మధు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేశంపేట్‌లో బూతు లెవల్ ఆఫీసర్స్ (బిఎల్‌ఓ) సమావేశం

**- షాద్ నగర్ ఆర్డి ఓ డి వెంకట మాధవరావు - ఓటరు నమోదు కార్యక్రమం, ప్రజా పాలన డేటా నమోదు కార్యక్రమం గురించి సూచనలు**







కేశంపేట్ మేజర్ న్యూస్ (జనవరి 12):

ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన (బిఎల్‌ఓ) బూతు లెవల్ ఆఫీసర్స్ సమావేశానికి హాజరైన షాద్ నగర్ ఆర్డి ఓ, డి వెంకట మాధవరావు మాట్లాడుతూ... ఓటర్ నమోదు కార్యక్రమం ,గ్రామాలలో () ఆఫీసర్ పని విధానం ఓటర్ లిస్టులో చనిపోయిన వారి పేర్లు తొలగించడం, భారత జాతీయూ డై, 18 సంవత్సరాలు నిండి ఉన్న యువతి యువకుల కొత్త ఓటర్ల ను నమోదు చేయడం ,ఫారం , 6, ఫారం 7 తదితర విషయాలు తెలుసుకొని వారికి సూచనలు ఇచ్చారు.ప్రజా పాలనకు వచ్చిన దరఖాస్తులు డేటా నమోదు కార్యక్రమాల పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆజామ్ అలీ ,ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి , ఉప తహసిల్దార్ గీత ,బూతు లెవెల్ అధికారులు, అంగన్వాడి మహిళా ఉద్యోగస్తులు సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి




కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12): యుగపురుషుడు స్వామి వివేకానందుని జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరాములు సూచించారు.స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకుని కందుకూరు మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి కార్యక్రమంలో భాగంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందడి శ్రీరామ్ పాల్గొని మాట్లాడుతూ.... వివేకానందుని ఆదర్శంగా తీసుకుని ప్రతీ విద్యార్థి యువ శక్తిని పెంపొందించుకోవాలని,భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడంలో,యువశక్తిని చైతన్యపరచడం లో వివేకానందుని కృషి అమూల్యం,అనితరసాధ్యమని, ఆయన ప్రవచనాలు నిత్యం ఎంతోమంది యువకులలో స్ఫూర్తిని భవిష్యత్తులోనూ నింపుతాయని అన్నారు. వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడడం కోసం వివేకానందుని మాట ఏబీవీపీ బాట అని, విద్యార్థి శక్తిని జాగృతం చేస్తూ ఏబీవీపీ ముందుకు నడుస్తోందని అన్నారు. భారతీయ తత్వం మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపేలా విద్యార్థులు పని చేయాలని,అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళులు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి డిల్లీ బాను ప్రసాద్, ఎబివిపి సోషల్ మీడియా కన్వీనర్ మనికుమర్, ఎస్ఎఫ్ సి కన్వీనర్ సాయి, జగదీష్, సంపత్, రాజేష్, అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల చేతిలో ఆయుధం సమాచార హక్కు చట్టం

**గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తూట్లు పొడిచింది: జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం**



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల చేతిలో ఆయుధంగా ఉండే సమాచార హక్కు చట్టాన్ని తూట్లు పొడిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రావ్ భవనంలో సమాచారం హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమాచార హక్కు వికాస సమితి 8వ రాష్ట్ర మహాసభ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరాము మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఎంతో బలోపేతం చేసేందుకు దోహద పట్టదని తెలిపారు. ప్రభుత్వంలో జరిగే పనులు లోటుపాట్ల గురించి సమాచారం తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంది అన్నారు. ఈ చట్టం ద్వారానే ప్రభుత్వంపై ప్రజలకు పట్టు పెరుగుతుందని తెలిపారు. చట్టం బలోపేతం చేస్తేనే పాలకుల చేతులు భయం మొదలవుతుందన్నారు. సోనియాగాంధీ నేతృాఎత్వంలో మన్మోహన్ సింగ్ అధ్యక్షతన ఈ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు.అతి త్వరలో సమాచార హక్కు కమిషన్ ను నియమిస్తారని తెలిపారు.అనంతరం మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చట్టాన్ని బలోపేతం చేస్తే పరిపాలనలో పారదర్శకత , అధికారులను జవాబుదారితనం ఉంటుందన్నారు. అధికార దుర్వినియోగం పాల్పడితే సామాన్యుడు ప్రశ్నించిన రోజే నిజమైన స్వాతంత్రం వచ్చిన రోజని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎండి ఖలీల్, వివిధ జిల్లాల నుండి సమాచార వికాస సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 12)ః మండలం లోని బాలంపెట్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలం అధ్యక్షుడు సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద యొక్క గొప్పతనాన్ని ఆయన యొక్క సేవలను కొనియాడారు. మహానుభావుడు భారతదేశం యొక్క కీర్తిని ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేసిన గొప్ప మహానుభావుడు స్వామి వివేకానందుడు అని అన్నారు. ఆయన యొక్క అడుగుజాడల్లో యువత నడవాలని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువతరం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, తాలూకా కన్వీనర్ కూంద్రు నరసింహులు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కోశాధికారి పాండురంగం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు జంబులప్ప, శక్తి కేంద్రం ఇంచార్జ్ సురేష్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలు అందజేత





దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 12)ః మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆలయ మందిరంలో కొలువుదీరిన శ్రీరాముల వారి అక్షింతలను ప్రజలకు చేరవేసేందుకు శ్రీరాములబివారి భక్తులు ఇంటింటికి తిరిగి అక్షింతలు అందజేశారు. ఈ నెల 22తేదీన అయోధ్యలో శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్టపాన జరుగుతుందని కావున ప్రతి ఒక్కరి ఇంట్లో సాయంత్రం ప్రతి ఇంటిలో 5 దీపాలు వెలిగించి దీపావళి జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, గురువు బస్వరాజ్ మాజీ జడ్పీటీసీ వెంకటమ్మా, పకిరప్ప, యు. దేవేందర్, బి. గణేష్, శ్యాంసుందర్ సుర్య రిపోర్టర్, ఎం రాఘువేందర్ సిహెచ్ కురుమప్ప కే నరేష్ వార్డు మెంబర్ సుంకరి శ్రీనివాస్ కే రాజు వద్ది రాము గుండుమల్ల పకిరప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 161వ, జన్మదినోత్సవం

## జిల్లా యువజన, క్రీడల అధికారి బల రామారావు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 12) : దేవర యాంజాల్ లోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రములో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ, జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తుంకుంట మున్సిపాలిటీ లో (నేషనల్ యూత్. 2024) అత్యంత వైభవోపేతముగా నిర్వహించలుడినది. ఈ కార్యక్రములో జిల్లా యువజన, క్రీడల అధికారి బలరామారావు దీప ప్రజ్వలన చేసి వివేకానందుని చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి యువతి, యువకులు వివేకానందుని ఆదర్శంగా తీసుకొని భావిభారత పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేటె లెవల్ మూత్ ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికేట్ ప్రధానం చేసారు, ముగ్గుల పోటీలో పాల్గొన్న మువతి- మువకులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమములో స్థానిక కార్పొరేటర్ ఉమాఆంజనేయులు, నేషనల్ మూత్ అవార్డు గ్రహీత సుధాగారు, ఇన్చర్జి జానకి రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద నేటి తరానికి ఆదర్శ మూర్తి

## మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 12) : స్వామి వివేకానంద పుట్టినరోజు సందర్భంగా స్వామి వివేకానందుని విగ్రహావిష్కరణ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. శుక్రవారంమూడు చింతలపల్లి మండలంలోని కేశవపూర్, స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి,బి.మాధవ రెడ్డిలు జరయ్యారు. స్వామి వివేకానంద నేటి తరానికి ఆదర్శ మూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో శామీర్పేట్ జడ్పిటిసి అనిత, కేశవాపూర్ సర్పంచ్, తూముకుంట సర్పంచ్ బుచ్చమ్మ, ఎంసిపల్లి ఎంపీపీ హారికమురళిగౌడ్, రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, పసర్పంచ్ లు, నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

★ ఎస్ఐ శ్రీశైలం



పోలీసులు సీజ్ చేసిన ట్రాక్టర్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12)ః ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీశైలం అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని చాపలగుడెం గ్రామ సమీపంలో ఉదయం 6గంటల సమయంలో బాలు కామునిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడనే సమాచారంతో పోలీసులు ట్రాక్టర్ ను పట్టుకొని అనుమతి పత్రాలు అడగగా లేవని చేపడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు. ఎస్సై మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనను ఉలంగిస్తే ఎంతటి వాడినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# స్మశాన వాటిక భూమిని కబ్జా

## చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

★ మండల తహసిల్దార్‌కు పిర్యాదు



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 12)ః స్మశాన వాటిక భూమిని కబ్జా చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు మండల తాసిల్దార్ భువనేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ధారూర్ మండల కేంద్రంలోని బాలుర హై స్కూల్ పక్కన ఉన్న ధారూర్ రెవెన్యూ కు చెందిన 0465 సర్వేనెంబర్ గల భూమిని బీసీ కులస్తుల స్మశాన వాటికు కేటాయించారని తెలిపారు. ఆ స్మశాన వాటిక భూమిని ప్రైవేటు వ్యక్తులు కడీలు వేసి కబ్జా చేస్తున్నా రని వెంటనే వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడి మాకు న్యాయం చేయాలని తెలిపారు. గ్రామస్తులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రామ్ నారాయణ, కావలి అంజయ్య,ఎల్. రాజేష్,ఎల్. అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీపీ, చైర్ పర్సన్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 12):స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్ సి నగర్ చందుపట్లగుడ చౌరస్తాలోని వివేకానంద విగ్రహానికి ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సభ్యుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యద ర్శి బొక్క రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు కంభం లక్ష్మారెడ్డి, వీరేశం, విగ్రహ దాత రాజశేఖరరెడ్డి, ప్రసాద్ జి, నరసింహారెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.

వికారాబాద్ టౌన్ పాస్టర్ ఫెలోషిప్

# నూతన కమిటీ ఎన్నిక



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 12)ః వికారాబాద్ టౌన్ పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీని శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని మిషన్ ఆసుపత్రిలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు జోసెఫ్, కార్యదర్శిగా నేహెమ్యా, ప్రధాన కార్యదర్శిగా పీటర్, కమిటీ సభ్యులు శ్రీనివాస్, పీటర్, సలహాదారులు అవినాష్, డాక్టర్ ఆనంద్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సలహాదారులు డాక్టర్ అవినాష్, నెహెమ్యా, డాక్టర్‌ఆనంద్‌లు మాట్లాడుతూ... పాడైపోయిన జీవితాలను బాగు చేయుటకు దైవజనులుపని చేయాలని సూచించారు. సువార్త పరిచర్యలో, మందిర నిర్మాణాల్లో వచ్చేప్రతి సమస్యల గురించి ప్రతి నెల దైవ జనులుగా అందరం కలిసి ప్రార్థించాలన్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలనుపరిష్కరించుకోవాలని, వికారాబాద్ టౌన్ అభివృద్ధి కోసం ప్రజల క్షేమం కోసంప్రార్థించాలని కోరారు. క్రైస్తవుల ఐక్యత కోసం అందరం ప్రార్థించి టౌన్ అభివృద్ధికి ప్రయాసపడాలని వారు కోరారు.

# వైభవంగా కుడారే మహోత్సవం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 12)మండల పరిధి ఎదులాబాద్ లోని శ్రీ గోదా సమేత శ్రీమన్నార్ రంగనాయకస్వామి దేవాలయంలో శుక్రవారం గోదాదేవికి ఘనంగా కుడారే(గంగానం) మహోత్సవంను నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలల్లో భాగంగా గోదాదేవికి 150 కుడారే పాత్రలల్లో అమ్మవారికి ప్రత్యేకంగా చేసిన నైవేధ్యం, ప్రసాదాలను వేసి గోదాదేవికి సమర్పించారు. అనంతరం కుడారేలను భక్తులకు పంపిణి చేశారు. ఉదయం గోదాదేవికి ప్రత్యేకపూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహిం చారు. ఆలయ ధర్మకర్త టీపీ లక్ష్మణాచార్యుల దంపతులకు ముఖద్వార నిర్మాణదాత బట్టె లక్ష్మన్ దంపతులు వస్త్రాలు సమర్పించి, గజమాల వేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు టీపీ గోవిందాచార్యులు, శేషాచార్యులు, అచ్యుతాచార్యులు, ఆదిత్యచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామాలను సందర్శించి, అభివృద్ధి పనులను

## పరిశీలించిన చైర్మన్ కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జనవరి, 12): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నరసింహ కాలనీ, యంనంపేట్, పోచారం, నారపల్లిలోని వైకుంఠధామాలను మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, ఏఈ నరేష్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సుర్వి రవీందర్‌తో కలిసి సందర్శించి, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వైకుంఠధామాలలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చైర్మన్ కొండల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు నర్రి కాశయ్య, అబ్బావతి నరసింహ, సామల బుచ్చిరెడ్డి, మోటుపల్లి పాండు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.